సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 143 వెల : 4 గురువారం 08 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## ఓ వైపు ఆపరేషన్ సింధూర్ మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్



**/న్యూఢిల్లీ,మే 07:** పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తామూ దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్–ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునినిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ






**న్యూఢిల్లీ, మే 07:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు– తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత వివరాలు 2లో



## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

- ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం
- విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు

**న్యూఢిల్లీ, మే 07:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు వివరాలు 2లో

## ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

- హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే... మాపై విమర్శలా..?
- దశల వారీగా అర్హు లందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**/హైదరాబాద్,మే7:** దేశంలో ఏడాది వ్యవధిలోనే 57వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ లో "నాట్కో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" నూతన భవనాన్ని ప్రారంభించి.. మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి వివరాలు 2లో



## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

- హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
- ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,మే7:** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో, వివరాలు 2లో

## దేశంలో భయానక పరిస్థితులు లేవు

- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



**/హైదరాబాద్,మే7:**దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయ పడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త వివరాలు 2లో



# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,మే7:** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురు వారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు వివరాలు 2లో



## భారత సైనిక పాటవానికి సెల్యూట్

- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్

**హైదరాబాద్,మే7:** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)

మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు-గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

### - ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

/హైదరాబాద్,మే7: పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందించారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు.

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమానసర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమానాలు కూడా రద్దయ్యాయి.

## దేశంలో భయానక పరిస్థితులు లేవు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు



ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు- సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ-సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు- తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కరిక్యులంలో భాగం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పదోన్నతులను కల్పించామన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రత్యేకంగా అమ్మ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. పదేళ్లుగా పేదలకు ఇళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ కాలం వెళ్లదీసి... ఇప్పుడు మాపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, నాట్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మినారాయణ, పీఎస్ఆర్ కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్

● సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం



హైదరాబాద్,మే7: పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

● 26మంది మావోయిస్టుల హతం

రాయపూర్,మే7: తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని

## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

● పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి

● పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి

● కేంద్ర జల సంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

న్యూఢిల్లీ, మే 07: కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్



కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# వీకే వర్క్‌షాప్‌లో కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కత్తెర రాములు డిమాండ్ డీజీఎం శ్రీకాంత్‌కు మెమొరాండం అందచేసిన ఏఐటీయూసీ నాయకులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 07.** కొత్తగూడెం వీకే వర్క్‌షాప్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) శ్రీకాంత్‌కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కత్తెర రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లోని కార్మికుల సమస్యలపై పిట్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించిన పలు అంశాలను డీజీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, తీవ్రమైన వేసవి దృష్ట్యా వర్క్‌షాప్‌లో సౌకర్యాలు మెరుగుపరచే వరకు కార్మికులకు ఫ్రీ-షిఫ్ట్ ఇవ్వాలని, కూలర్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు.వర్క్‌షాప్‌లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న స్థానిక కార్మికులతోనే టెండల్ టెండల్ సూపర్వైజర్ ఖాళీలను భర్తీ చేయాలని, అదే పద్ధతిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న టెండల్ పోస్టులను భర్తీ చేసి స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ వేసవిలో వర్క్‌షాప్ నుండి సత్తుపల్లి వెళ్లే కార్మికుల కోసం ఏసీ సౌకర్యం ఉన్న వాహనాన్ని ఏర్పాటు చేయాలని, బైక్ స్టాండ్ సౌకర్యం కల్పించాలని, గుండె జబ్బులు , వివిధ ఆరోగ్య కారణాల వల్ల శస్త్ర చికిత్సలు జరిగి సర్వీస్ దగ్గరపడి విధిలేని పరిస్థితుల్లో ఫిట్ ఫర్ సర్వీస్ గా మారి వయోభారంతో పనులు చేసుకుంటున్న సీనియర్ కార్మికుల మీద పని భారం తగ్గించాలని బరువు గల వస్తువులు ఎత్తడానికి ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి నెల సేఫ్టీ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, క్యాంటీన్ సౌకర్యాన్ని క్యాంటీన్ కార్మికులకు, అప్రెంటిస్‌లకు డీవీఆర్ కార్మికులకు అందేలా చూడాలని కోరారు. కొత్త క్యాంటీన్‌ను నిర్మించి అక్కడి నుంచే జీఎం ఆఫీస్, ఆర్‌సీహెచ్‌పీ, ఎస్&పీసీ తదితర విభాగాలకు ఆహారం సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు డీజీఎంకు మెమొరాండం అందజేశారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన డీజీఎం శ్రీకాంత్ తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కత్తెర రాములు, పిట్ కార్యదర్శి మధు కృష్ణ, పిట్ కమిటీ సభ్యులు ఆది రాజేందర్, కరుణాకర్, గౌరీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధలు భరించలేక వ్యక్తి ఆత్మహత్య







**తంగళ్ళపల్లి మే 7:** తంగళ్ళపల్లి మండలం కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నివాసం ఉంటున్న తాడూరు రామ్ కుమార్ 38 పద్మశాలి అనే ఆర్థిక వ్యక్తి పరిస్థితి బాగాలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విగత జీవిగా ఉన్న తన తండ్రిని పసిప్రాయంలో ఉన్న తన చిన్న కుమారుడు చూసి నాన్న.. లే.. అంటూ పిలవడం,వచ్చి రాని సైగలు చేస్తూ,తలను నిమురుతూ లేపడంతో ఈ దృశ్యాలను చూసిన స్థానికుల గుండెలు తరుక్కుపోయాయి. తన తండ్రి ఇక లేడని తెలియని పసి పిల్లోడ్ని చూసిన స్థానికుల హృదయాలు కలిచివేశాయి. మృతుడికి భార్య అనిత 33 రజక, ముగ్గురు కొడుకులు సుఖ జిత్11 సంవత్సరాలు, శ్రీ వాస్తవ్ 5 సంవత్సరాలు, విహాన్ 1 సంవత్సరాలు ఉన్నారు.

# ఫలించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని కృషి.

**నీటి ఎద్దడి నివారణకు 8.92కోట్ల డీఎంఎఫ్టి నిధులు మంజూరు.తీరనున్న నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 07.** కొత్తగూడెం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలనే లక్ష్యంతో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. కూనంనేని ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారంకోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ (డీఎంఎఫ్టి) ద్వారా రూ.8.92 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిధులతో ట్యాంకులు, పంపు హౌజులు, సంపులు, నూతన పైపు లైన్లు, పైపులైన్ల మరమ్మత్తులు, బోర్లు ఏర్పాటు చేయనున్నారు. కోయగూడెం, సోలెంగుంపు, శేషయ్య గుంపు, ఉప్పరిగూడెం, నర్సింహసాగర్, నారంగ్ తండా, నిమ్మలగూడెం, సింగభూపాలెం, పెనుబల్లి, సాటివారిగూడెం, కరిగెట్టు, సరెకల్ల గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారంకోసం రూ.2.92కోట్లు మంజూరుకాగా, చుంచుపల్లి మండలానికి రూ.1.70కోట్లు, సుజాతనగర్ మండలానికి రూ.1.40కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలానికి రూ.1.53కోట్లు, పాల్వంచ మండలానికి రూ.1.37కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 71పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు, డీఎంఎఫ్టి ద్వారా మంజూరైన రూ.8.92కోట్ల విలువచేసే పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేస్తామని, కాలానుకతీతంగా ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్దంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిష్కారంకోసం కృషి జరుగుతోందని, ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేపట్టి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంజూరైన రూ.8.92 పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి సమస్య ఉండదని కూనంనేని స్పష్టం చేశారు. నీటి సమస్య పరిష్కారంకోసం పెద్దమొత్తంలో నిధులురాబట్టడం పట్ల కూనంనేని ప్రజల నుంచి హర్షం చేశారు.

# దెబ్బకి దెబ్బ తీసిన భారత సైనికులకు నా సెల్యూట్

## ఆళ్ళ మురళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 07.** కొత్తగూడెం బుధవారం భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న మన భారత ఆర్మీ జవాన్లకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపి వారికి ఘనంగా సెల్యూట్ తెలిపారు. మన దేశ ఆర్మీ తలుచుకుంటే పాకిస్తాన్‌ను చీమల మాదిరిగా నలిపేయగలదన్న విషయాన్ని ఈ ఆపరేషన్ ద్వారా దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చిందన్నారు. ఏనాడు అనవసరంగా భారతదేశం వేరే దేశాలపైకి దాడి చేయలేదని అదే సమయంలో మన దేశంలో అమాయకుల పట్ల ముష్కరులు చేసే దాడులకు ధీటైన సమాధానం ఇవ్వడంలో వెనుకడుగు వేయదన్నారు. భారతదేశం మౌనంగా ఉందంటే అది బలహీనత కాదని మన సహనమన్నారు. పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారతదేశ ఆర్మీ చేతిలో పాకిస్తాన్ బలి అవ్వక తప్పదన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలకు ఇది గట్టి హెచ్చరిక అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమ వరి ధాన్యం ప్రవేశాన్ని అడ్డుకున్న నల్లగొండ జిల్లా పోలీస్ మరియు రెవెన్యూ యంత్రాంగం

**సంఘటన స్థలాన్ని సందర్శించి వాస్తవ అంశాలను పరిశీలించిన నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్..**





**దామరచర్ల 07 మే( న్యూస్ : 9** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి ఆంధ్రప్రదేశ్- తెలంగాణ అంతర్రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వరి ధాన్యంతో కూడిన ఏపీ 39 టిఆర్ 1458 గల నెంబర్ లారీ వాహనం అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా తెలంగాణ రాష్ట్ర నల్లగొండ జిల్లా పోలీసు శాఖ మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో అడ్డుకోవడం జరిగిందని దీనికి సంబంధించిన సమాచారం నల్లగొండ జిల్లా ఎస్పీ కి సమాచారం అందించగా వెంటనే స్పందించి ఉన్నతాధికారి ఆదేశాల మేరకు నిలిపివేయడం జరిగిందని దానికి సంబంధించిన సమాచారంపై నల్లగొండ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ తో పాటుగా స్థానిక మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు సంయుక్తంగా బుధవారం సంఘటన స్థలాన్ని సందర్శించి పలు అంశాలను పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎంఎస్పి ధరతో పాటుగా అదనంగా మరో 500 రూపాయలను బోనస్ గా చెల్లిస్తున్నందున సరిహద్దు ఇతర రాష్ట్రాలకు చెందిన కొందరు దళారులు అధిక ధరలకు తెలంగాణలో విక్రయించుకోవాలనే ఉద్దేశంతో అక్రమ పద్ధతిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఈ మార్గం గుండా ప్రవేశించి తెలంగాణ రాష్ట్రంలో ఇతర పలు ప్రాంతాల్లో స్థానిక రైతుల పేరుతో వివిధ రైస్ మిల్లులకు విక్రయిస్తున్నారని తెలియజేస్తూ గతంలో కూడా ఇదే మాదిరిగా అక్రమంగా వరి ధాన్యంతో ప్రవేశించిన మరో ఏడు లారీ వాహనాలను సీజ్ చేసి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగిందని ఇప్పుడు పట్టుబడి చేసిన వాహనంపై పూర్తి దర్యాప్తు చేసి చట్ట పరమైన తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.అలాగే ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణలోకి ప్రవేశించే సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద ఇన్నైన్ సీసీ కెమెరాల ద్వారా నిత్యం జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ యంత్రాంగం క్షుణ్ణంగా పర్యవేక్షణ ఉంటుందని తెలియజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుండి అక్రమ వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా తీసుకున్న నిర్ణయానికి నల్లగొండ జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు రెవెన్యూ శాఖ సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేయడం జరిగింది.

# బీటీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయ్యాలి

**సామాజిక కార్యకర్త, లాయర్ కర్నే రవి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 07 .** మణుగూరులో ప్రజా సమస్యలను తీర్చడంలో సామాజిక కార్యకర్త కర్నే రవి ముందుంటున్నారు. జీవో నెంబర్ 68 కింద మంజూరైన బీటీ రోడ్ల పనులు ప్రారంభించే విధంగా కృషి చేయాలని మణుగూరు ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం గిరి సంక్షేమ డిపార్ట్మెంట్ ద్వారా బీటీ రోడ్ల పనులు మంజూరయ్యాయని ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులు గురి చేస్తున్నారు అని మణుగూరు ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ కు తెలియజేశారు. పివి కాలనీ నుండి రేగులగండి వరకు 1కోటి 35 లక్షలు మంజూరయ్యాయని, ఎస్సిసిఎల్ రోడ్డు నుండి వాగు మల్లారం వరకు 1 కోటి 27 లక్షల రూపాయలు, పగిడేరు నుండి సమ్మక్క సారలమ్మ గుడి వరకు 1కోటి 27 లక్షలు, యువిఎస్ కూనవరం నుండి ఏనికసర్వాయిగుంపు వరకు 1కోటి 87 లక్షల రూపాయలు, రైల్వే స్టేషన్ మణుగూరు నుండి రాయన్నపేట వరకు 75 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఏదైతే క్రితమే మంజూరైన ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని దీనికిగాను జిల్లా కలెక్టర్ త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. అదే విధంగా మణుగూరు ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు ఈ సందర్భంగా కర్నే మాట్లాడుతూ త్వరితగతిన రోడ్లను పూర్తి చేసి ప్రజాభివృద్ధికి పాటుపడాలని కోరారు

# టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా గొల్లసురేష్ యాదవ్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారంపూడి మండల పార్టీ కార్యకర్తల సమావేశం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో బుధవారం సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులుగా ఇనప రాజు పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గొల్ల సురేష్ యాదవ్ ను పార్టీ అధ్యక్షులుగా పార్టీ కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన సురేష్ యాదవ్ ను పార్టీ కార్యకర్తలు అభినందించారు సీనియర్ నాయకులు పంగులూరు అంజయ్య,పంగులూరి పుల్లయ్య,బట్టేడి శ్రీనివాసరావు,చప్పిడి రాము,మునుగోడు సత్యం, కటికలబాలకృష్ణ,తండా మస్తాన్ జానీ, బొమ్మిన శేషగిరిరావు,తోట అబ్బాయి ,కర్నాటి మహేష్ తదితరులు అభినందించారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు మరియు 11 విశేష ద్రవ్యములతో పంచామృత అభిషేకములు మహిళా భక్తులచే కుంకుమ పూజ 108 ప్రసాదాలు అమ్మవారి ఉత్సవ మూర్తికి లక్ష పుష్పార్చన అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు మేళ తాళాలతో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహం గ్రామోత్సవం జరిగింది. ఈ గ్రామోత్సవంలో కోలాటం మరియు భక్తి పాటలతో అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు మద్ది హనుమంతరావు మరియు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యం 75 మంది ఉగ్రవాదులను హతమార్చడం నిజంగా దేశం గర్వించదగ్గ విషయం.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముస్లిం మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సలీం ఖురేషి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 07.** కొత్తగూడెం పాకిస్తాన్ ఉగ్రవాదుల గుండెల్లో సింహ స్వప్నంలా తుద ముట్టిస్తున్న భారత సైన్యం మరియు మన భారత ప్రధాని ధైర్యశాలి, భారత ప్రజల ఆరాధ్య దైవం మోదీజీ జిందాబాద్, జిందాబాద్, జిందాబాద్ యావత్ భారతావని మీకు రుణపడి ఉంటుంది. మీరు భారతదేశానికి ప్రధానమంత్రి కావడం మా పూర్వజన్మ సుకృతం అని ఒక ప్రకటనలో తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముస్లిం మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సలీం ఖురేషి.

# తిరువూరు నియోజక వర్గ టిడిపి అబ్జార్వర్ సుఖావాసి పర్యటన



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** తిరువూరు నియోజక వర్గ అబ్జార్వర్ సుఖావాసి శ్రీనివాసరావు గారు,సూరపనేని రాజా గారి ఆధ్వర్యంలో దాట్ల శ్రీనివాసరావు గారు,వల్లభనేని గిరిబాబు(ఎన్నారై),ఎన్ టి వెంకటేశ్వరరావు గారు కృష్ణప్రసాద్ గారు,తుమ్మల అనిల్ గారు,కౌలూరి రాజా గారు,రాయల సుబ్బారావు గారు,మేడా రాజశేఖర్ గారు గంటా రాజేష్ గారు తదితరులు పాల్గొని తాతకుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు కి సంబంధించిన విషయాలపై అభిప్రాయాల సేకరణ తీసుకోవటం జరిగింది అనంతరం విస్సన్నపేట మండల పరిధిలోని లలితా సూపర్ మార్కెట్ దగ్గర తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం సమాయత్తంలో భాగంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి పార్టీ నాయకులు సమన్వయముతో కలిసి కట్టుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని నాయకులకు కార్యకర్తలకు విజ్ఞప్తి చెయ్యటం జరిగింది.11 గం.లకు నరసాపురం,సాయంత్రం 3 గం.లకు చంద్రుపట్ల తండా,6 గం.లకు చంద్రు పట్ల,10 వ తేదీన విస్సన్నపేటలో ఉదయం 9 గం.లకు,కొండపర్వలో సాయంత్రం 5 గం.లకు సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిందనీ తెలియచేసారు.11 గం.లకు నరసాపురం,సాయంత్రం 3 గం.లకు చంద్రు పట్ల తండా,6 గం.లకు చంద్రుపట్ల,10 వ తేదీన విస్సన్నపేటలో ఉదయం 9 గం.లకు,కొండపర్వలో సాయంత్రం 5 గం.లకు సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిందనీ తెలియచేసారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్లాటర్ హౌస్‌ను సందర్శించిన జిహెచ్ఎంసి కమిషనర్



**గౌలిపుర :** పాతబస్తీ గౌలిపుర డివిజన్లోని మేకల మండి కమేలా స్లాటర్ హౌసును జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణణ్ పరిశీలించిన అనంతరం ఆరెకటిక సంఘం, నాయకులు, స్థానికులతో స్లాటర్ హౌస్ నిర్మించి ఎన్ని సంవత్సరాలు అయ్యింది. ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిహెచ్ఎంసి కమిషనర్ ఆరే కటిక సంఘ నాయకులతో స్లాటర్ త్వరలో ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ వెంకన్న, గౌలిపుర కార్పొరేటర్ ఆల భాగ్యలక్ష్మి, ఆరె కటిక సంగం గౌలిపుర ప్రెసిడెంట్ యూ యశ్వంత్ రావు, జనరల్ సెక్రెటరీ ఎం రమేష్ కుమార్, ఎం మారుతీ రావు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ శివకుమార్, సెక్రెటరీ జమాల్పూర్ బాబురావు, జి అశోక్, బి మల్లేష్, గౌలిపుర ఆరెకటిక సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సకల జనులకు ఏసుక్రీస్తు మార్గదర్శకుడు

**- రెవరెండ్ డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్**



**హనుమకొండ :** ప్రతి సంవత్స రం 3 తేదీ నుంచి 7వ తేదీ వరకు కరుణాపురం క్రీస్తు జ్యోతి మందిరం లో ఐదు రోజులు ప్రార్థనలు జరుగుతాయని రెవరెండ్ బ్రదర్ పాల్సన్ రాజ్ తెలిపారు. బుధవారం కరుణాపురం లోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో విలేకరులతో మాట్లాడుతూ క్రీస్తు జ్యోతి ప్రార్థన పండుగలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఉదయం అల్పాహారం మధ్యాహ్నం సాయంత్రం భోజనాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. బుధవారం చివరి రోజు సందర్భంగా ప్రత్యేక ప్రార్థన పండుగలు నిర్వహించినట్లు గోపు జయప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.

# గోశాలకు గడ్డి కట్టల వితరణ



**నార్కెట్పల్లి :** మండలంలోని చెరువు గట్టు గ్రామం సమీపంలోని సోమేశ్వర శివజ్ఞాన పీఠంలో గల గోశాల గోవులకు గడ్డి కట్టలను నార్కట్పల్లికి చెందిన ఆర్య వైశ్య నాయకులు దోసపాటి విష్ణుమూర్తి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హిందువులు సకల దేవత నివాసంగా భావించే గోవులకు ఆహారం అందజేయడం నా అదృష్టంగా భావిస్తు న్నాను అని తెలిపారు. ఈ కాలంలో గోశాల నిర్వహణ వ్యయప్రాయాసలతో కూడుకున్నదని కావున ప్రతి ఒక్క హిందువు తమకు దగ్గరలోని గోశాలలకు తమకు తోచిన సాయం చేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో గోశాల నిర్వహకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వాసవి మాత జయంతి



**మెట్ పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు లు మైలారపు లింబాద్రి, పట్టణ అధ్యకు లు రాంబాబు, దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్ , చాడ చందు, గంప శ్రీనివాస్, కట్కం శంకర్ ఎల్మీ రవి, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, చిటిమీల్లి శ్రీనివాస్, కోట కిరణ్ కుమార్,జొన్న శ్రీనివాస్, పంపోట్టి అమర్నాథ్, ఎలగందుల సంతోష్, నరేంద్రుల రవి, ఆర్యవైశ్య మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గుడికి రూ.5 లక్షల విరాళం



**చేవెళ్ల:** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న దేవాలయ నిర్మాణానికి చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, తనయుడు బీజేపీ యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి ఐదు లక్షల రూపాయలు విరాళంగా దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కురుమ సంఘం నాయకులు చేవెళ్ల బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల గుళ్లకు దాతల విరాళం



**నార్కెట్ పల్లి :** నార్కట్పల్లి పట్టణంలోని ముత్యాలమ్మ, మారమ్మ గుడి, కట్ట మైసమ్మ గుడి, కోట మైసమ్మ నాలుగు గుళ్ళు పునర్నిర్మాణం చివరిదశకు వచ్చింది. ఇంకా డబ్బుల కొరత ఉన్నందున,నిర్మాణపు పనుల బాధ్యత వహిస్తూ,గుళ్ళకు తన వంతు విరాళంగా మాజీ ఎంపీటీసీ, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య రెండు లక్షల రూపాయ లు, గ్రామ ప్రముఖులు యానాల రామిరెడ్డి ఒక లక్ష రూపాయలు, కుమ్మర సంఘం పట్టణ అధ్యక్షులు రాధారపు యాదగిరి ఇరవై వేల రూపాయలు, కుమ్మర సంఘం మండల శాఖ ఉపాధ్యక్షులు రాధారపు దేవయ్య పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలు మాట్లాడుతూ గుళ్ల నిర్మాణానికి తమ వంతు సహాయంగా విరాళాలు అందజేసినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయాలి

**ఆదిమూర్తి నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల ఎదుట ఏఐఎస్బి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**




**అనంతపురం :** ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ముందస్తు అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్న శ్రీ చైతన్య పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బుధవారం అనంతపురం ఆదిమూర్తి నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల ఎదుట ఏఐఎస్బి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెట్టి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను పక్కకు నెట్టి శ్రీ చైతన్య పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను వేలాది రూపాయలకు తల్లిదండ్రులకు విక్రయిస్తూ విద్య మాఫియా చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న శ్రీ చైతన్య పాఠశాలలపై తక్షణమే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య పాఠశాలలపై చర్యలు తీసుకొని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని విద్యాశాఖ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు విజయ్, మధు, ఉపేంద్ర, మనోహర్, ప్రవీణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ సక్సెస్ సంబురాలు



**మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, బిజెపి ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయం సందర్భంగా టపాకు లు కాల్చి సంబురాలు చేశారు. కాశ్మీర్ పహేల్గాంలో ముష్కరుల దాడిలో హిందూ మహిళల సింధూరాన్ని లేకుండా చేసిన ఉగ్రాముకల స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన దాడి విజయవంతం కావడంతో భారత ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ దాడితో పాకిస్థాన్లో గల పలు ఉగ్రవాద సంస్థల స్థావరాలను ధ్వంసం చేసి భారత ఆర్మీ సత్తా చూపారని కొనియాడారు. భారత సైన్యానికి నూట నలభై కోట్ల మంది భారతీయులు పూర్తి మద్దతుగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పోహార్ తుకారం, రాజశేఖర్, విజయ్, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బొడ్ల రమేష్, ఏలేటి నరేందర్ రెడ్డి, ధోనికెల నవీన్ , మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, రజిని, నరేందర్ రెడ్డి, రాజ్ పాల్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సిపిఎం సన్మానం



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల విడుదలైన పదవ తరగతి, ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ.., ప్రభుత్వ పాఠశాల లో చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం ఆదర్శనీయమన్నారు. రాబోయే ఉన్నత చదువుల్లో మరింత కష్టపడి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన సంగిశెట్టి రాజేష్, సిల్వేరు వరుణ్, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన కునూరు స్పందన,శ్రీమోజు సందీప్ కుమార్‌లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, సిపిఎం శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, పాల సంఘం చైర్మన్ బల్గురి ఉపేందర్, కూనూరు వెంకటేష్, భారత మృత్యుంజయ, మిర్యాల భాస్కర్, రాపోలు ప్రభాకర్, దోమలపల్లి నర్సింహా, సిల్వేరు రాజు, అక్బర్, వర్కాల నాగరాజు, జెల్ల శ్రీనాదం, కునూరు గణేష్, గుంజె సైదులు, మార్త భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టం ముస్లిం పేదలకు వరం..

**ప్రతిపక్షాల దుష్ప్రచారం తిప్పికొట్టాలి**
**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్**



**నెల్లికుదురు:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం దేశంలోని ముస్లింలకు గొప్ప వరమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తుంపిళ్ల శ్రీనివాస్ అన్నారు. వక్ఫ్ చట్టసవరణ 2025 పేదల హక్కులు పేదలకే దక్కుతాయన్నారు. స్థానిక విశ్రాంతి భవనంలో బుధవారం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. దీనికి హాజరై ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు చట్టంపై చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కట్టాలని పిలుపునిచ్చారు. గతంలో ముస్లిం రాజకీయ ధనిక వర్గాలు ఆక్రమించుకున్న సంబంధిత ఆస్తులు సైతం కొత్త చట్టం ద్వారా బయటికి వచ్చి డిజిటలైజేషన్ జరిగి పేదలకు సమాన హక్కులు చేకూరుతాయన్నారు. ముస్లిం మహిళలకు బిజెపి ప్రభుత్వం త్రిబుల్ తలాక్ తీసుకువచ్చి ఆత్మగౌరవం పెంచిందన్నారు. చట్టంపై ముస్లింలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చందు రాజు యాదవ్, జిల్లా మైనార్టీ కో కన్వీనర్ యం.డి ముస్తాఫ,జిల్లా నాయకురాలు రాధ పటేల్,నల్లాని పాపరావు, భవానీ ప్రసాద్,రాస యాకిరెడ్డి,కర్నె ప్రభాకర్ రెడ్డీ,సురెష్,సంతోష్,దుస్స యాకన్న,వంగాల రామచంద్రు, రమెష్,క్రృష్ణ,రమెష్,మహెష్,చంటి గుంశావళి,తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణంలో కుడా చైర్మన్



**హనుమకొండ :** వరంగల్ భద్రకాళి దేవాలయంలో భద్రకాళి భద్రేశ్వరుల 7వ రోజు కళ్యాణ మహోత్సవాలకు వరంగల్ జిల్లా పెరిక కుల (పురగిరి క్షత్రియ) సంఘం వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళ్యాణంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెరిక కుల సంఘం అధ్యక్షులు, కమిటీ మెంబర్లు స్వాగతం పలికి శాలువలతో సత్కరించారు. వారికి ఆలయ ఈవో శేషు భారతి ప్రధాన అర్చకులు, ఆలయ నిర్వాహకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# వాసవి మాత జయంతి వేడుకలు



**ఆమనగల్లు:** వాసవి మాత జయంతి ఉత్సవాలు అమనగల్లు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం అధ్యక్షుడు వీరబ్రహ్మ రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.నర్సింహ, డాక్టర్ శ్రీనివాస్, కోశాధికా బిక్కుమాండ్ల పాండయ్య, శ్రీ రామదూత పీఠాధిపతి శివానంద స్వామి, బొజ్జ నరసింహ, కండే హరిప్రసాద్, పాప్ శెట్టి కుమారస్వామి, జూలూరు నరసింహ, జూలూరి వాసు, రాజలింగం వాస శ్రీనివాస్, రవీంద్రనాథ్, జగన్, కుట్ర మల్లేష్, విడియాల ప్రసాద్, కొరివి రమేష్, మంచుకొండ విష్ణువర్ధన్, వాసు బి, గార్లపాటి ఈశ్వరయ్య, ప్రతాప్, కిషోర్, అర్థం లక్ష్మయ్య అర్థం, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాలుగా సహనం పాటించాం



**అమనగల్లు:** ఆమనగల్లు మండలం మున్సిపాలిటీ బిజేపి, బీజేవైఎం యువమోర్చా, మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతం సందర్భం గా భారీ ర్యాలీని నిర్వహించి, టపాకులు పేల్చి, సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి కండే హరి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతంకి "ఆపరేషన్ సింధూర్" తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధాని నరేంద్ర మోడికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నివాసం నుంచి నరేంద్ర మోదీ రాత్రంతా పర్యవేక్షణలో భారత్ ఎయిర్ ఫోర్స్ చేసిన ఈ దాడిలో జైషే మహమ్మద్, లష్కరే తోయిబా, మరియు ఇతర తొమ్మిది టెర్రరిస్ట్ హెడ్ క్వార్టర్స్ పైన మన ఆర్మీ దాడి చేసింది. చనిపోయిన వారి సంఖ్య, దాడి వివరాలు 10:0 గంటలకు సీసీఎస్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 80 మంది మరణించినట్లుగా నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కో కన్వీనర్ గోరేటి నరసింహ, బిజెపి జిల్లా నాయకులు ముక్తాల వెంకటయ్య, కౌన్సిలర్స్ చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, దొడ్డు కృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, ఎర్రవోలు మహేష, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల రాఘవ, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు ఉపయుక్తం

**హెచ్ఎం బయ్య రవీందర్**




**ఇనుగుర్తి:** సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని హెచ్ఎం బయ్య రవీందర్ అన్నారు. ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం నుంచి ఈనెల 20 వరకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, తపన్, రమేష్, ఈ శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, రాజ్, మహమ్మద్, నగేష్ పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి, రేణుకా ఎల్లమ్మ విగ్రహాల ప్రతిష్ఠ

**హాజరైన ఎమ్మెల్యే వీరేశం**



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా,రామన్నపేట మండలం,సర్నేనిగూడెం గ్రామంలో నూతనంగా ప్రతిష్టా పన చేసిన బొడ్రాయి,పెద్దమ్మ తల్లి, రేణుకా ఎల్లమ్మ తల్లి దేవతల విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆపరేషన్ సిందూర్.. ఆ 9 ఉగ్ర స్థావరాలనే ఎందుకు టార్గెట్ చేశారంటే

**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను ఇండియా టార్గెట్ చేసింది. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి బోర్డర్ సమీపంలో ఉన్న ఉగ్ర కేంద్రాలను ఇండియా పేల్చివేసింది. మొత్తం 9 టెర్రర్ కేంద్రాలను ఇండియా టార్గెట్ చేసింది. ఆ 9 కేంద్రాలనే ఎందుకు టార్గెట్ చేసిందన్న దానిపై ఓ ప్రత్యేక రిపోర్టును అందిస్తున్నాం. ఉగ్రదాడికి ప్లాన్లు వేయడం, చొరబాట్లకు పాల్పడడం ఆ కేంద్రాల నుంచే జరుగుతోంది. ఇండోపాక్ బోర్డర్ వద్ద జరుగుతున్న పరిణామాలను అంచనా వేసి.. పాక్ వైపున ఉన్న ఆ కేంద్రాలను ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసం చేశారు.బహవల్‌పుర్.. జైషే ఈ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం పాకిస్థాన్‌లోని పంజాబ్‌లో బహవల్‌పుర్ ఉంది. ఈ ఆపరేషన్‌లో ఇదే ప్రధాన టార్గెట్. జైషే ఈ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం ఈ సిటీలోనే ఉన్నది. ఆ ఉగ్ర సంస్థకు మసూద్ అజార్ నేతృత్వం వహిస్తున్నారు. ఇండియాలో జరిగిన అనేక ఉగ్ర దాడులకు ఆ సంస్థతో లింకు ఉన్నది. 2001లో పార్లమెంట్‌పై జరిగిన దాడి, పుల్వామా సూసైడ్ బాంబింగ్‌కు లష్కరే సంస్థే ప్రధాన కారణం.మురిద్కే.. లష్కరే తోయిబా బేస్ క్యాంపు.. శిక్షణ కేంద్రం లాహోర్‌కు ఉత్తరం వైపున 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. లష్కరే తోయిబాకు ఇదో ముఖ్య కేంద్రం. ఇక్కడే లష్కరే కు చెందిన జమాత్ ఉద్ దవా వింగ్ ఉంది. సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. మురిద్కే కేంద్రంలో శిక్షణ ప్రాంతాలు, లాజిస్టిక్ సపోర్టు కేంద్రాలు,




ఉపదేశ కేంద్రాలు ఉన్నాయి. 2008 ముంబై దాడులకు చెందిన ఉగ్ర శిక్షణ ఇక్కడే జరిగినట్లు భావిస్తున్నారు.కోట్లీ.. బాంబర్ ట్రైనింగ్, టెర్రర్ లాంచ్ బేస్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కోట్లీ కేంద్రం ఉన్నది. సూసైడ్ బాంబర్లు, చొరబాటుదారులకు ఇక్కడే శిక్షణ జరుగుతుంది. ఇక్కడ ఒకేసారి 50 మంది ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చే సామర్థ్యం ఉన్న వసతులు ఉన్నాయి.గుల్‌పూర్.. రాజౌరీ, పూంచ్ జిల్లాల్లో జరిగే దాడులకు ఈ కేంద్రం లాంచ్‌ప్యాడ్‌లా పనిచేస్తుంది. జమ్మూకశ్మీర్‌లోని ఆ రెండు జిల్లాల్లో జరిగే దాడులకు గుల్‌పూర్‌ను ఉగ్రవాదులు కేంద్రంగా మార్చుకున్నట్లు గుర్తించారు. 2023, 2024 సంవత్సరాల్లో ఇక్కడ నుంచే ఎక్కువ దాడులు జరిగాయి. భారతీయ భద్రతా కాన్వాయ్‌లు, పౌర కేంద్రాలను ఇక్కడ నుంచి ఉగ్రవాదులు టార్గెట్ చేసినట్లు భావిస్తున్నారు.సవాయి.. కశ్మీర్ లోయల్లో జరిగే దాడులకు ఇక్కడ ఉన్న లష్కరే క్యాంపుకు లింకు ఉన్నది. ఉత్తర కశ్మీర్‌లో జరిగే దాడులకు సవాయి క్యాంపుతో లింకు ఉన్నట్లు గుర్తించారు. సోన్‌మార్గ్, గుల్మార్గ్, పెహల్గామ్‌లో జరిగే దాడుల్లో సవాయి ఉగ్ర క్యాంపుతో లింకు ఉన్నది.సర్జల్, బర్నాలా.. చొరబాటుదారులకు ఇవి కేంద్రాలు.. అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖకు దగ్గరగా ఉన్నాయి. సర్జల్, బర్నాలా కేంద్రాలు.. చొరబాటుదారులకే ముఖ్య కేంద్రాలుగా భావిస్తున్నారు.మెహమూనా ఉగ్ర కేంద్రం.. హిజ్బుల్ ముజాహిద్దీన్ ఇక్కడ ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. సియాల్‌కోట్‌కు సమీపంలో ఈ క్యాంపు ఉన్నది. ఉగ్ర సంస్థ హిజ్బుల్ ముజాహిద్దీన్ దీన్ని వాడుతున్నది. కశ్మీర్‌లో చాన్నాళ్ల నుంచి ఈ క్యాంపు యాక్టివ్‌గా ఉన్నది. నిజానికి ఈ గ్రూపు ప్రస్తుతం తన కార్యకలాపాలను తగ్గించినా.. దాని ఆనవాళ్లు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.బిలాల్ క్యాంపు.. జేషే మొహమ్మద్‌కు చెందిన మరో ల్యాంచ్‌ప్యాడ్ ఇది. దీన్ని కూడా గత రాత్రి దాడిలో ధ్వంసం చేశారు. చొరబాటుకు పాల్పడడానికి ముందు ఉగ్రవాదులు ఇక్కడే బస చేస్తారు. భారతీయ భూభాగంలోకి చొరబాడేందుకు ఈ క్యాంపును తుది ట్రాన్సిట్ పాయింట్‌గా భావిస్తారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

## 23 మంది మావోయిస్టుల హతం


**కొత్తగూడెం ప్రగతి మైదాన్, మే 7 :** తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య భీకర కాల్పులు జరిగాయి. వివరాలు.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా కర్రెగుట్టల్లో గత రెండు వారాల పైగా వేల సంఖ్యలో భద్రతా దళాలు మావోయిస్టుల వేటలో నిమగ్నమైన విషయం విదితమే. ఈ క్రమంలోనే ఇప్పటివరకు సుమారు పదిమంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.కాగా తాజాగా బుధవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్ట ప్రాంతాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు మావోయిస్టులు తారాసపడ్డారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇప్పటివరకు 23 మంది మావోయిస్టులు నేలకొరిగినట్లు సమాచారం. కాగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలం నుంచి భారీగా



ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతిమ లక్ష్యంగా జరుగుతున్న ఆపరేషన్ "కగార్" స్వల్ప విరామం తర్వాత తీవ్ర రూపం దాల్చింది. ప్రస్తుతం జరుగుతున్న ఎదురు కాల్పుల్లో మావోయిస్టులు భారీ సంఖ్యలోనే మృతి చెందారు అన్న వార్తలు వినవస్తున్నాయి. అయితే డ్రోన్ కెమెరాల సహాయంతో మావోయిస్టుల కదలికలను పసిగట్టి కాల్పులకు పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం.

# ఆంధ్రా సాములోరా? బాసర అమ్మవారా?

**బాసరలో పుష్కరఘాట్‌ను కబ్జా చేసిన స్వామీజీ**
**గోదావరి నిత్య హారతి కార్యక్రమంతో వసూళ్ల దందా**
**భక్తి ముసుగులో రోజుకు 50 వేల నుంచి లక్ష కలెక్షన్లు**
**ఉదయం పూట ఘాట్ అద్దెకిస్తూ మరోరకం వ్యాపారం**
**లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ధ్వంసంతో ప్రస్థానం**
**శ్రీ వేద భారతి పాఠశాల నిర్వాహకుడిపై ఆరోపణలు**
**ఘాట్‌లో అడుగుపెట్టేందుకు వణుకుతున్న అర్చకులు**
**అమ్మవారి ఉనికికే ప్రమాదమంటున్న స్థానికులుభక్తి**
**ముసుగులో రోజుకు 50 వేల నుంచి లక్ష కలెక్షన్లు**



**ప్రత్యేక ప్రతినిధి, బాసర** 'అన్ని కులాల వారికి వేదం నేర్పిస్తా. హైందవ ధర్మాన్ని పెంపొందించమే నా లక్ష్యం' అంటూ పుష్కరకాలం క్రితం పవిత్ర బాసర క్షేత్రంలోకి ఆంధ్రా స్వామీజీ ఒకరు వచ్చారు. 2011లో శ్రీ వేదభారతి పీఠం పేరుతో వేద పాఠశాలను ప్రారంభించారు. అన్ని కులాల పిల్లలకు వేదం నేర్పించడమనేది మంచి విషయమేనని బాసర గ్రామస్థులంతా ఆయనకు బాసటగా నిలిచారు. అమ్మవారి క్షేత్రంలో వేద పాఠశాల ఉంటే గుర్తింపు వస్తుందని భావించారు. హైందవ ధర్మం పేరు చెప్పడంతో హిందూ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నుంచి పూర్తి సహకారం లభించింది. అందరి మద్దతుతో మొదలైన స్వామీజీ ప్రస్థానం నేడు వ్యవస్థలనే శాసించే స్థాయికి ఎదిగింది. స్థానిక నాయకులకు స్వామీజీ ఏం చెప్తే అదే వేదంగా మారింది. అదే ఇప్పుడు ఆయన చేతిలో ఆయుధంగా మారింది.బాసర క్షేత్ర ప్రతిష్ఠను ఆయన మంటగలుపుతున్నా అడిగేవారు, అడ్డు చెప్పేవారు లేకుండా పోయారు. బీసీ వేద విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే పోలీసులు, అధికారులు సైతం ఏం చేయలేని పరిస్థితి నెలకొన్నది. వేద పాఠశాల ముసుగులో గుర్తింపు తెచ్చుకున్న స్వామిజీ సరస్వతి క్షేత్రానికే పెను ప్రమాదంగా మారుతారని, గోదావరి ఘాట్‌ను కబ్జా చేసి నిత్య హారతి పేరుతో లక్షల రూపాయల వసూళ్ల దందా చేస్తాడని, సరస్వతీ అమ్మవారి సన్నిధిలో అనాదిగా వస్తున్న పలకపై బియ్యంతో చేసే అక్షరాభ్యాసానికి పోటీగా బీజాక్షర విషవృక్షాన్ని నాటుతాడని కలలో కూడా అనుకోలేదని స్థానికులు ఇప్పుడు వాపోతున్నారు. వేద పాఠశాల పేరుతో మొదలు పెట్టి విద్యార్థుల ప్రాణాలు బలిగొనే వరకు ఎన్నో ఆకృత్యాలు, ఎన్నో అరాచకాలు. ఇప్పటికైనా వాటిని అడ్డుకోలేకపోతే బాసర సరస్వతీ అమ్మవారి ఉనికే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉన్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విధ్వంసంతో మొదలైన ప్రస్థానం వేద విద్యానంద గిరిస్వామి ప్రస్థానం బాసరలో 2007-08 సమయంలో మొదలైంది. ఎక్కడి నుంచి వచ్చారో తెలియదు కానీ తన శిష్యుడి ద్వారా బాసరలో కొంత భూమిని కొనుగోలు చేశారు. ఆ భూముల్లో ఓ రాళ్ల గుట్టలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సైతం స్వామిజీ తొలగించినట్టు స్థానికులు గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఈ అంశాలపై వరుస వార్తా కథనాలు సైతం వచ్చినట్టు చెప్తున్నారు. పట్టా భూమి కావడంతో అడ్డుకోలేకపోయామని గ్రామస్థులు అంటున్నారు.ఇలా స్వామిజీ ప్రస్థానం ఓ ఆలయ విధ్వంసంతో మొదలైందని చెప్తున్నారు. కొంతకాలం అక్కడే గుడిసె వేసుకున్న స్వామి అన్ని కులాలకు వేద విద్య పేరుతో ప్రచారం మొదలుపెట్టారు. అలా 2011లో స్వామీజీ వేద పాఠశాలను ప్రారంభించారు. ఏపీ నుంచి, తెలంగాణలోని కొన్ని జిల్లాల నుంచి వివిధ కులాల విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నారు. కొంతకాలం అయ్యాక స్థానికంగా పరిచయాలు పెంచుకున్నారు. అలా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ బీజేపీ నాయకుడితో స్వామీజీకి పరిచయం ఏర్పడింది. 2015లో గోదావరి పుష్కరాల సమయంలో ఆలయ సమీపంలో పుష్కర ఘాట్లు నిర్మించారు.ఆ సమయంలో గోదావరి పరివాహక ప్రాంతం మొత్తం ఘాట్లు ఏర్పాటు చేశారు. 2017 నవంబర్ 4న తనకు పరిచయమైన బీజేపీ నాయకుడి ప్రోత్సాహంతో స్వామీజీ దక్షిణ గంగా వేద నిత్యహారతి పేరుతో బాసర గోదావరిలో నిత్య హారతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకోసం ఘాట్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించారు. అది సదరు బీజేపీ నాయకుడి రిసార్ట్ ముందున్న ఘాట్ కావడంతో అందులో ఆ నేతకు కొంత భూమి ఉందని స్థానికంగా చెప్పుకుంటూ ఘాట్‌ను కబ్జా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాశీ తరహాలో ఆకట్టుకొని బురిడీ నిత్య హారతి నిర్వహణ ఆలోచన వచ్చాక స్వామిజీ పాఠశాలలోని విద్యార్థులను కాశీకి తీసుకువెళ్లారు. అక్కడే కొన్ని రోజుల పాటు గంగా హారతిపై శిక్షణ తీసుకున్నారు. ఆ తరహాలో ఇక్కడ హారతి ఇచ్చేందుకు అక్కడ అర్చకుల భంగిమలు, చదివే మంత్రాలు, డ్రెస్ కోడ్ ఇలా అన్నింటినీ పరిశీలించారు. కాశీ తరహాలో ఇక్కడ హారతి ఇవ్వడం మొదలుపెట్టారు. బాసరకు వచ్చే భక్తులు నిత్యహారతి చూడటం మొదలైంది. అలా నిత్యహారతి కార్యక్రమాన్ని ప్రచారంలోకి తెచ్చారు. భక్తులను ఆకట్టుకొని సోషల్ మీడియా ద్వారా ఫాలోవర్లను పెంచుకున్నారు. 2017లో వేద పాఠశాల నిర్వహణ, నిత్య హారతి లాంటి దైవ కార్యాలను నిర్వహిస్తున్నామని ఇందుకోసం రూ.15 లక్షల నిధులు కావాలంటూ నేరుగా ప్రభుత్వానికే దరఖాస్తు పెట్టుకున్నారు.నిర్మల్ నుంచి అప్పుడు దేవాదాయశాఖ మంత్రిగా ఉన్న ఇంద్రకరణ్‌రెడ్డిపై ఈ మేరకు స్థానికుల నుంచి ఒత్తిడి తీసుకువచ్చారు. దీంతో 2019లో దేవాదాయశాఖ ధూపదీప నైవేద్యం కింద ఆలయానికి వచ్చే సీజీఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు వేద పాఠశాలకు మంజూరు చేసింది. కానీ ఇప్పటి వరకు ఆ రూ. 10లక్షలు ఏం చేశారు? ఎక్కడ ఖర్చు పెట్టారు అన్న లెక్కలేవీ చెప్పలేదు. నిబంధనల ప్రకారం ఈ లెక్కలు వెల్లడించాల్సి ఉందని, కానీ ఆరేండ్లు పూర్తి కావస్తున్నా లెక్కలు చెప్పలేదని, ఇప్పటికైనా ఆ వివరాలు వెల్లడించాలని బాసర ఆలయ ఈవో 2024 జూలై 8న సదరు పాఠశాల నిర్వాహకుడైన స్వామిజీకి లేఖ రాశారు. కానీ దానికి సమాధానం ఇప్పటికీ రాలేదని తెలిసింది. దీంతో ఆ డబ్బులు సైతం దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్వామీజీ ఖాతాలోకి సొమ్మువసూలు చేసిన డబ్బులు ఇన్ని సంవత్సరాలుగా ఎంత మొత్తం వచ్చాయి? ఆ డబ్బులు ఏం చేశారు? ఎక్కడ ఖర్చు పెట్టారనే దానిపై లెక్కా పత్రాలు లేవు. నిబంధనల ప్రకారం నిత్య హారతిపై వచ్చే ఆదాయం బాసర ఆలయానికి ఇవ్వాలి. కానీ ఇక్కడ ఆలయంతో సంబంధం లేకుండా వసూలు చేసిన డబ్బులన్నీ స్వామీజీకి వెళ్లిపోతున్నాయి. పుష్కరఘాట్‌లో నిత్యహారతిలో వచ్చే ఆదాయమే కాకుండా, ఉదయం ఇదే ఘాట్‌ను అద్దెకు ఇస్తారని తెలిసింది. వివిధ జిల్లాల నుంచి వచ్చే అర్చకులు పూజలు చేసుకోడానికి, అపరకర్మలకు, సంకల్పాలకు, యాగాలకు, హోమాలకు ఘాట్‌ను ఇచ్చి డబ్బులు వసూలు చేస్తారని అక్కడికి వచ్చే భక్తులు చెప్తున్నారు. ఇలా పుష్కరఘాట్‌ను కబ్జా చేసి విచ్చలవిడిగా డబ్బులు వసూళ్లు చేయడం, ఆలయ ఆదాయానికి గండి కొడుతుండటంతో స్థానికుల నుంచి తిరుగుబాటు మొదలైంది.

# జైషే, లష్కరే, హిజ్బుల్ ఉగ్రస్థావరాలే

## లక్ష్యంగా భారత్ దాడులు

**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలపై భారత్ విరుచుకుపడింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. మిస్సైళ్లతో మొత్తం 9 పాక్ ఉగ్రస్థావరాలను వాయుసేన పూర్తిగా ధ్వంసం చేసింది. 4 జైషే మహ్మద్, 3 లష్కరే తోయిబా, 2 హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. కోట్లి, బహవల్‌పూర్, మురిద్కే, ముజఫరాబాద్, చాక్ అమ్రు, గుల్పూర్, భీంబర్, సియాల్‌కోట్‌లో దాడులకు పాల్పడింది. మురిద్కేలోని లష్కరే తోయిబా, బహవల్‌పూర్‌లోని జైషే మహ్మద్ ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని మెరుపు దాడులు చేసింది. పాకిస్తాన్ తేరుకునేలోపే ఆపరేషన్ సిందూర్‌ను భారత సైన్యం విజయవంతంగా పూర్తి చేసింది. ఇక ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత్ ప్రపంచ దేశాలకు వివరించింది. అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి దాడుల సమాచారం తెలిపింది.అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ. లోపు ఉన్న ఉగ్రస్థావరాలను భారత సైన్యం టార్గెట్ చేసింది. ఈ పరిధిలోనే బహవల్‌పూర్‌లో జైషే మహమ్మద్ ప్రధాన కార్యాలయం, మురిద్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ. దూరంలో లష్కరే తోయిబా క్యాంపు, సరిహద్దు నియంత్రణ రేఖ



పూంఛ్ రాజౌరీకి 35 కి.మీ. దూరంలో ఉన్న గుల్పూరు, పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్ లోపల 30 కి.మీ. పరిధిలో ఉన్న సవాయ్ లష్కరే క్యాంప్, జేఎం లాంచ్‌ప్యాడ్ బిలాల్ క్యాంప్, రాజౌరీకి ఎదురుగా నియంత్రణ రేఖకు 15 కి.మీ. దూరంలో ఉన్న జేఎం లాంచ్‌ప్యాడ్ బిలాల్ క్యాంప్, రాజౌరీకి ఎదురుగా నియంత్రణ రేఖకు 10 కి.మీ. పరిధిలో ఉన్న బర్నలా క్యాంప్, సాంబా కతువా ఎదురుగా అంతర్జా తీయ సరిహద్దుకు 8 కి.మీ. దూరంలో ఉన్న సర్జల్ క్యాంప్, అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో సియాల్ కోట్ సమీపంలో ఉన్న హెచ్ఎం శిక్షణా శిబిరం మెహమూనా క్యాంప్‌పై మెరుపుదాడులకు పాల్పడింది.

# భారత సైన్యాన్ని చూసి గర్విస్తున్నా

## ఎంపీ సుప్రియా సూలే

**న్యూఢిల్లీ** ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం ( పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడిచేసి పదుల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టడంపై 'నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్ వర్గం) ' ఎంపీ సుప్రియా సూలే స్పందించారు. భారత సైన్యాన్ని చూసి తాను గర్విస్తున్నానని ఆమె వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ అసాధారణమైన, అద్భుతమైన చర్య అని సుప్రియా సూలే అన్నారు. ఆపరేషన్ సింధూర్‌కు సంబంధించి భారత ప్రభుత్వం చేసిన ప్రకటనను తాను మెచ్చుకుంటున్నానని ఆమె చెప్పారు. ఇది ఏ దేశానికో, పౌరులకో వ్యతిరేకంగా చేసిన పోరాటం కాదని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసిన పోరాటమని, ఈ చర్యను తాను స్వాగతిస్తున్నానని సూలే తెలిపారు.పహల్గాం ఉగ్రదాడకి ప్రతీకారంగా



పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం బుధవారం ఉదయం మెరుపు దాడులు చేసింది. ఈ దాడుల్లో మొత్తం 80 మంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అందులో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబానికి చెందిన 10 మంది హతమైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంలో ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# ఆపరేషన్ సిందూర్.. జైషే చీఫ్ మసూద్ కుటుంబం హతం

**పెహల్‌గామ్** ఉగ్రదాడికి భారత్ ధీటుగా బదులిచ్చింది. ఉగ్రదాడి జరిగిన 15 రోజుల తర్వాత 'ఆపరేషన్ సిందూర్' అశీఅ పేరుతో దాయాదిదేశంపై మెరుపు దాడులు చేసింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. భారత్ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజార్ కుటుంబం మొత్తం హతమైనట్లు తెలుస్తోంది.భారత్ జరిపిన దాడుల్లో పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో గల మసూద్ నివాసం పూర్తిగా ధ్వంసమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు, నలుగురు సహాయకులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. జైషే చీఫ్ ప్రాణాలతోనే ఉన్నట్లు తెలిసింది. భారత్ జరిపిన దాడిలో తన కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయినట్లు మసూదే స్వయంగా వెల్లడించినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ, అంతర్జాతీయ మీడియా నివేదిస్తోంది.మరణించిన వారిలో మసూద్ అజార్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య,



మేనకోడలు, ఐదుగురు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. వీరితోపాటు పలువురు అజార్ స్నేహితులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ సందర్భంగా భారత్‌కు మసూద్ డెడ్లీ వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. దాడికి ప్రతీకారం తీర్చుకుంటామంటూ హెచ్చరించినట్లు తెలుస్తోంది.గత నెల 22న పెహల్‌గామ్‌లోని మినీస్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. పర్యాటకులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. దాయాది దేశంపై ప్రతీకారం తీర్చుకోవాలంటూ డిమాండ్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో పెహల్‌గామ్‌లో ఉగ్రదాడి జరిగిన 15 రోజులకు భారత్ ప్రతీకార చర్యకు దిగింది.'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాయాదిదేశంపై మెరుపు దాడులు చేసింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ విరుచుకుపడింది. పాక్ ఆర్మీ, పౌరులకు ఎలాంటి నష్టం కలగకుండా ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు వార్తలొస్తున్నాయి. జైషే మహమ్మద్, మురిద్కే లష్కరే తోయిబా క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు తెలుస్తోంది.

# ప్రతిదాడి చేసే హక్కును వినియోగించుకున్నాం:

## విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రి



**న్యూఢిల్లీ** ఆపరేషన్ సిందూర్ గురించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీమీడియాకు వివరించారు. పెహల్గామ్ ఉగ్రదాడికి కారణమై వారిని మన ఇంటెలిజెన్స్ గుర్తించిందని, ఆ ఉగ్రమూకల్ని టార్గెట్ చేసినట్లు మిశ్రి వెల్లడించారు. ఉగ్ర స్థావరాలను గుర్తించి, ఉగ్రవాదుల్ని రూపుమాపాని ఆయన పేర్కొన్నారు. విక్రమ్ మిశ్రి మీడియా సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ పాల్గొన్నారు. జమ్మూకశ్మీంర్‌లో జరుగుతున్న ప్రగతి, అభివృద్ధిని ఉగ్రవాదులు టార్గెట్ చేశారని ఆయన అన్నారు. పెహల్గామ్ దాడి పట్ల జమ్మూకశీ మ్ర్‌తో పాటు యావత్ దేశ ప్రజల్లో సహజంగా ఆగ్రహం వ్యక్తం అయ్యింద న్నారు. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసే హక్కును ఇండియా వినియోగించుకున్నట్లు చెప్పారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి :

## బీఆర్ఎస్ నాయకులు

**ఎల్లారెడ్డిపేట:** అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నిన్న రాత్రి కురిసిన వర్షానికి సిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐకెపీ సెంటర్‌లో



నిలువ ఉంచి ధాన్యం రాశులు తడిసిపోయాయి. ఈ సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ నాయకులు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని తూకం వేసి రైతుల అకౌంట్లో త్వరగా డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగన్న, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, మాజీ జడ్పీటీసీ చీటీ లక్ష్మణరావు, నాయకులు మందాటి రాము, తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలలో పెరిగిన

# భక్తుల రద్దీ..శ్రీవారి

## హుండీకి రూ. 3.27 కోట్లు ఆదాయం

**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 8 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 69,214 మంది భక్తులు దర్శించుకోగా 26,599 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.27 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టీటీడీ ఈవో జె. శ్యామలరావు తెలిపారు. తెలియడంతో టీటీడీ అదనపు సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి ఆయన తనిఖీలు చేపట్టారు. భక్తులు ఆటోవాలాల నుంచి ఇబ్బందులు పడుతున్నారని, సరైన భక్తులకుశాశ్వత పరిష్కార మార్గం దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు

**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్తాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించి, మిస్సైళ్లతో ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్తాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను పూర్తిగా ధ్వంసం చేశాయి. మొత్తం తొమ్మిది స్థావరాలపై ఇండియన్ ఆర్మీ దాడులు చేపట్టింది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. ఈ దాడులకు సంబంధించి అర్ధరాత్రి భారత సైన్యం ఎక్స్‌లో పోస్టు చేసింది. కోట్లీ, బహవల్‌పూర్, ముజఫరాబాద్ ప్రాంతాల్లో లష్కరే



తోయిబా, జైషే మహ్మద్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులకు పాల్పడింది. మెరుపుదాడులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పాకిస్తాన్ తేరుకునేలోపే ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తి చేశారు. పహల్గాం దాడికి బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని భారత్ వెల్లడించింది. దాడులకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని రక్షణ శాఖ ప్రకటించింది. ఈ ఉదయం 10 గంటలకు రక్షణ శాఖ మీడియా ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక భారత్‌లోని శ్రీనగర్, జమ్మూ, అమృత్‌సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలను మూసివేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు విమానాశ్రయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది కేంద్రం. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధాని మోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. భారత్ మాతాకీ జై అంటూ రాజ్‌నాథ్ సింగ్ ట్వీట్ చేశారు. 1971 తర్వాత తొలిసారి పాక్ భూభాగంలో భారత్ దాడులు జరిపింది.

# ఆ విమానాన్ని పేల్చేస్తాం ముంబై ఎయిర్‌పోర్ట్‌కు బెదిరింపు కాల్

**ముంబై :** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మంగళవారం అర్ధరాత్రి తర్వాత మెరుపు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. ఈ దాడుల నేపథ్యంలో మహారాష్ట్రలోని ముంబై ఎయిర్‌పోర్ట్ కు బాంబు బెదిరింపు కాల్ రావడం కలకలం రేపుతోంది. చండీగఢ్ నుంచి ముంబైకి వస్తున్న ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లు ఎయిర్‌పోర్ట్‌కు ఉదయం ఫోన్ కాల్ వచ్చింది. ఆ విమానాన్ని పేల్చేస్తామంటూ బెదిరించారు. అయితే, విమానం ముంబై ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. భద్రతా బలగాలు వెంటనే విమానాన్ని ఖాళీ



చేయించి.. తనిఖీలు నిర్వహించారు. అయితే, అందులో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభ్యం కాలేదు. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పాక్‌పై ప్రతీకార దాడుల వేళ బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తోంది.

# ఆపరేషన్ సిందూర్ మీడియా సమావేశంలో ఇద్దరు మహిళా ఆఫీసర్లు ఎవరీ వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషి?

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఆపరేషన్ సిందూర్(%ాజూవతీఫ్‌అశీఅ ాఅఅఎశీశీతీ%) గురించి భారత సర్కారు మీడియాకు వెల్లడించింది. ఆ మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో పాటు ఇద్దరు మహిళా ఆఫీసర్లు పాల్గొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు కల్నల్ సోఫియా ఖురేషి ఆ ఆపరేషన్ గురించి వివరించారు. ఇద్దరు మహిళా ఆఫీసర్లతో మీడియా సమావేశాన్ని నిర్వహించి మహిళా శక్తిని ఇండియా చాటింది. ఆపరేషన్‌కు సిందూర్ అని పేరు పెట్టడంలో నిగూఢ అర్థం దాగి ఉన్నది. పెహల్గామ్ ఉగ్రదాడిలో భర్తలు కోల్పోయిన మహిళలు తమ సిందూరాన్ని కోల్పోయారు. ఆ మహిళలను గౌరవిస్తున్న రీతిలో సిందూర్ అనే పేరు పెట్టారు. విశ్వసనీయమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశామని, ఆ ఉగ్రవాదులు




సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడ్డారని, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ మిలిటరీ కేంద్రాలను టార్గెట్ చేయలేదని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు. మొత్తం 9 ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. ప్రతిదాడి అంశంలో భారత్ నిగ్రహాన్ని ప్రదర్శించిందని, పాకిస్థాన్ కవ్వింపు చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకు సమాయత్తం అయి ఉన్నామని తెలిపారు. వింగ్ కమాండ్ వ్యోమికా సింగ్.. భారతీయ వైమానిక దళంలో హెలికాప్టర్ పైలెట్. నేషనల్ క్యాడెట్ కార్ప్స్‌లో ఆమె చేశారు. ఇంజినీరింగ్ చదివారు. 2019, డిసెంబర్ 18వ తేదీన ఫ్లయింగ్ బ్రాంచ్‌లో పర్మనెంట్ కమిషన్‌లో చేరారు. కల్నల్ సోఫియా ఖురేషి.. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌లో ఉన్నత అధికారి. భారతీయ సైన్యంలో ఓ ఆర్మీ కాంటింజెంట్‌కు నాయకత్వం వహిస్తున్న తొలి మహిళా ఆఫీసర్‌గా ఉన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై అంతర్జాతీయ మీడియా ఆసక్తి

**పెహల్‌గామ్** ఉగ్రదాడికి పాక్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాయాదిదేశంపై మెరుపు దాడులు చేసింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసింది. పాక్ ఆర్మీ, పౌరులకు ఎలాంటి నష్టం కలగకుండా దాడి చేసింది. ఈ దాడుల్లో ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు వార్తలొస్తున్నాయి. జైషే మహమ్మద్, మురిద్కే లష్కరే తోయిబా క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు తెలుస్తోంది. అయితే, రెండు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితులను ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. ముఖ్యంగా భారత్ దాడులపై అంతర్జాతీయ మీడియాఆసక్తి చూపింది. సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్, బీబీసీ, అసోసియేటెడ్ ప్రెస్, రాయిటర్స్ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు.. ఈ దాడు



లను విస్తృతంగా తమ పత్రికల్లో కవరేజ్ చేశాయి. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' కు సంబంధించిన వార్తలను మినిట్ టు మినిట్ తమ పత్రికల్లో ప్రముఖంగా ప్రచురించాయి. భారత్-పాకిస్థాన్‌ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను కూడా ప్రస్తావించాయి. పెహల్‌గామ్ దాడి తర్వాత జరిగిన పరిణామాలు, ప్రస్తుత ఆపరేషన్ ఇలా ప్రతీదాన్ని సువివరంగా రాసుకొచ్చాయి. 'పాక్‌పై భారత్ వైమానిక దాడులు', 'తొమ్మిది స్థావరాలపై భారత్ వైమానిక దాడులు' వంటి హెడ్‌లైన్స్‌తో కథనాలను ప్రచురించాయి.

# జీహెచ్ఎంసీలో మరో గలీజు దందా

**స్టాండింగ్ కమిటీ ఆమోదం లేకుండానే అప్పగింత పార్కును**
**మూడేళ్ల పాటు ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టిన జోనల్ కమిషనర్**
**జోనల్ అధికారాలు కట్ చేస్తూ నిర్ణయం ఇక మీదట**
**స్టాండింగ్ కమిటీలో చర్చించాకే లీజు ఇవ్వనున్న అధికారులు**

**హైదరాబాద్ , :** జీహెచ్ఎంసీలో గ'లీజు' వ్యవహారం మరో చోట వెలుగులోకి వచ్చింది..బల్దియా ఆస్తులను అక్రమ పద్ధతిలో లీజుకు తీసుకుని దర్జాగా అనుభవిస్తున్నారు. ఏళ్ల తరబడి లీజు గడువు ముగిసిన వాటిని స్వాధీనం చేసుకోవడంలో ఎస్టేట్ విభాగం నిర్లక్ష్యాన్ని ఆసరా చేసుకుంటూ ప్రైవేట్ వ్యక్తులు ఇష్టారీతిలో దందా చేస్తున్నారు. మార్కెట్లు, మున్సిపల్ దుకాణాలే కాదు పార్కులను సైతం అడ్డగోలు సంపాదనకు తెరలేపుతున్నారు. మూసాపేట సర్కిల్-23లోని బాలాజీ నగర్ డివిజన్‌లో ప్లే పార్కును ఓ ప్రైవేట్ వ్యక్తికి అప్పగించారు. సదరు పార్కును డెవలప్‌మెంట్ చేసి వ్యక్తి అందులో ప్లేయింగ్ కోర్ట్ (ఎనిమిది రకాల క్రీడలు) ఏర్పాటు చేసి ఫీజులు పెట్టి నిర్వహణ చేపడుతున్నాడు. అంతేకాకుండా ఏటా బల్దియాకు రూ. 18 లక్షలు చెల్లిస్తున్నాడు. మూడేళ్ల పాటు సదరు వ్యక్తికి పార్కును లీజు ఇచ్చారు. స్టాండింగ్ కమిటీలో చర్చించి 2019 డిసెంబర్ 5న నిర్ణయం తీసుకున్నారు. ఐతే గడువు ముగిసిన నేటికీ ఎలా కొనసాగుతుందంటూ ఫిర్యాదులు రావడం వెనుక విచారణ



చేపడితే స్టాండింగ్ కమిటీ ఆమోదం లేకుండానే మరో మూడేళ్ల పాటు ఆ వ్యక్తికి జోనల్ కమిషనర్ కట్టబెట్టారని తేలింది. దీంతో తక్షణమే ఈ తరహా ఎక్కడెక్కడ ఉన్నాయనే అంశంపై ఇటీవల జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. అంతేకాకుండా జీహెచ్ఎంసీకి సంబంధించిన ఆస్తులు ఏవైనా సరే ఇక మీదట స్టాండింగ్ కమిటీలో చర్చించాకే తదుపరి కేటాయింపులు జరిగేలా తీర్మానం చేశారు. ఏడాది నుంచి మూడేళ్ల పాటు లీజు, నిర్వహణ ఏదైనా స్టాండింగ్ కమిటీకి ప్రతిపాదనలు పెట్టాలని కమిటీ సభ్యులు తీర్మానం చేశారు.

గడువు ముగిసిన చర్యలేవీ? జీహెచ్ఎంసీ ఆస్తులను దశాబ్దాల క్రితం అద్దెకు తీసుకొని గడువు ముగిసినా, వాటిని ఖాళీ చేయకుండా ఇతరులకు అప్పగించకుండా అడ్డుపడుతున్న లీజుదారులు, వాటిని సబ్ లీజులకు ఇచ్చి లక్షల రూపాయలు అద్దెలు వసూలు చేసుకొని జీహెచ్ఎంసీకి కేవలం వేలల్లో మాత్రమే చెల్లిస్తున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 22 మార్కెట్లుండగా, వాటిలో 2152 స్టాళ్లు ఉన్నాయి. వెజిటేబుల్ మార్కెట్లు 5, నాన్ వెజ్ మార్కెట్లు 7 రెండు కలిపి 10 ఉన్నాయి. మున్సిపల్ కాంప్లెక్స్‌లు 19 ఉండగా యూని ట్లు 715 వరకు ఉండగా మోడల్ మార్కెట్లు 37 ఉండగా 589 షాపులు ఉన్నాయి. సుమారు రెండు దశాబ్దాల నుంచి అద్దెలు చెల్లించని వ్యాపారులు ఉన్నట్లు గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నారే తప్ప వారిని ఖాళీ చేయించి కొత్త టెండర్ల ద్వారా ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టి సారించడంలో ఎస్టేట్ విభాగం విఫలం చెందిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఆన్‌లైన్‌లోకి చేర్చేదెప్పుడు..? గ్రేటర్ వ్యాప్తంగా జీహెచ్ఎంసీ ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రార్ ఏర్పాటు చేసి దాని ప్రకారంగా కంప్యూటరైజ్ చేశారు. ఆస్తులకు సంబంధించిన లీజు పూర్తయిన, ఇంకా కొనసాగుతున్నట్లు వివరాలను సేకరించి వారందరికీ నోటీసులు జారీ చేసి వాటి వివరాలను అందులో పొందుపర్చాలని నిర్ణయించారు. లీజుకు తీసుకున్న వ్యక్తి వినియోగించుకుంటున్నారా లేదా ఇతరులు ఉపయోగించుకుంటున్నారా అని క్షేత్ర స్థాయిలో జోనల్ అసిస్టెంట్ ఎస్టేట్ అధికారులు విచారించి ఈ నివేదిక సిద్ధం చేయడంలో తాత్సారం చేస్తుండటం గమనార్హం.

# 'కలికిరి'లోనూ తెలంగాణ కోటా కట్

**సైనిక్ స్కూల్ ప్రవేశాల్లో తెలంగాణకు అన్యాయం**
**కోటా పునరుద్ధరణకు తల్లిదండ్రుల పోరు**
**ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేత**

**హైదరాబాద్, :** కోరుకొండ సైనిక్ స్కూల్‌లో తెలంగాణ కోటా సీట్ల రద్దు రగడ కొనసాగుతుండగా, తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని కలికిరి సైనిక్ స్కూల్లోనూ తెలంగాణ కోటా రద్దు చేశారు. 2025-26 విద్యాసంవత్సరానికి కలికిరి సైనిక్ స్కూల్లోనూ తెలంగాణకు గల హోం స్టేట్ హోదాను ఉపసంహరించారు. ఇటీవలే కేంద్ర రక్షణశాఖ సైనిక్ స్కూల్స్ విభాగం కలికిరి సైనిక్ స్కూల్‌లో తెలంగాణకు గల హోం స్టేట్ హోదాను ఉపసంహరిస్తున్నట్టు స్పష్టంచేసింది. కోరుకొండ, కలికిరి సైనిక్ స్కూళ్లల్లో హోం స్టేట్ హోదాలో తెలంగాణ విద్యార్థులు 67% సీట్లకు పోటీపడేవారు. కానిప్పుడు కోరుకోండతోపాటు, కలికిరి సైనిక్ స్కూళ్లల్లో తెలంగాణ విద్యార్థులు కోటాలో పోటీపడాల్సిన పరిస్థితి నెలకొన్నది. తెలంగాణ హోం స్టేట్ హోదాను ఉపసంహరించడం, తెలంగాణ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఉన్న ఫలంగా అడ్మిషన్లను రద్దుచేయడాన్ని తల్లిదండ్రులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఢిల్లీలో కేంద్ర రక్షణశాఖ




సహాయ మంత్రి సంజయ్‌సేథ్‌ను కలిసి న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుతం సైనిక్ స్కూళ్లల్లో తెలంగాణకు గల న్యాయమైన కోటాను పునరుద్ధరించాలని, తెలంగాణలో రెండు సైనిక్ స్కూళ్లను స్థాపించాలని, భవిష్యత్తులో వచ్చే నోటిఫికేషన్లలో రాష్ట్రాలవారీగా రిజర్వేషన్ మార్గదర్శకాలను స్పష్టంచేయాలని కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. మనకే సైనిక్ స్కూల్ ఉంటే 67% దక్కేవి మా బాబు లక్ష్మణ్‌సాయి సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ టెస్టు రాశారు. రెండేండ్లుగా పరీక్షకు ప్రిపేరవుతున్నాడు. ఈ సారి ఓబీసీ కోటాలో సీటు వస్తుందని ఆశపడ్డాం. కానిప్పుడు హోం స్టేట్ హోదాను రద్దుచేశారు. దీంతో మా ప్రయత్నమంతా వృధా అయ్యింది. ఇప్పుడు సీటు రావాలంటే 33% సీట్లకు పోటీ పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలో ఒక్క సైనిక్ స్కూల్ లేదు. మనకే సైనిక్ స్కూల్ ఉంటే 67% సీట్లు దక్కేవి. శ్రీరాములు, విద్యార్థి తండ్రి.

# కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్
# హైదరాబాద్ నగర భద్రతపై సీపీ ఆనంద్ ప్రెస్‌మీట్..!

**హైదరాబాద్ భద్రతపై సీవీ ఆనంద్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆపరేషన్ అభ్యాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాకిస్తాన్‌పై దాడి తర్వాత శాంతి భద్రతల నోడల్ అధికారిగా సీవీ ఆనంద్ నియామకమయ్యారు.**

**హైదరాబాద్** హైదరాబాద్‌లో ఉన్న డిఫెన్స్ కార్యాలయాలకు హైసెక్యూరిటీ ఇచ్చామని, సివిల్ ఏరియాతో పాటు డిఫెన్స్ ఏరియాలో భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. సాధారణ పరిస్థితులు ఏర్పడేదాకా ప్రభుత్వ అధికారుల లీవ్స్ రద్దు చేసినట్టు పేర్కొన్నారు. నగరంలో మాక్‌డ్రిల్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. కొద్దిసేపట్లో హైదరాబాద్‌లో మాక్‌డ్రిల్ జరుగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు ఐసీసీసీ నుంచి జీహెచ్ఎంసీ ప్రాంతానికి సందేశం వెళ్తుందన్నారు. రెండు నిమిషాల పాటు సైరన్ మోగుతుందని పేర్కొన్నారు. సైరన్ మోగిన తర్వాత



ప్రజలకు స్పందించాల్సిన తీరుపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. సైరన్ మోగిన తర్వాత ప్రజలు ఇండ్లల్లోనే ఉండాలని.. బయటకు రావొద్దన్నారు. బయట ఉన్న వారు సురక్షిత నిర్మాణాల్లోకి వెళ్లిపోవాలని.. వాహనాలపై వెళ్తున్న వారు తమ వాహనాలను నిలిపివేసి సమీప నిర్మాణాల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఇవాళ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని నాలుగు ప్రాంతాల్లో ఈ మాక్ డ్రిల్ జరుగుతుందన్నారు. సుమారు 15 నిమిషాల పాటు కొనసాగుతుందన్నారు. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ జరుగుతుందన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపకశాఖ వ్యవహరించాల్సిన తీరుపై ఆదేశాలు వెళ్తాయన్నారు. వచ్చే కొన్ని రోజుల పాటు సంబంధిత విభాగాల్లో ఎవరూ సెలవులు తీసుకోవద్దని ఆదేశాలు ఉన్నాయన్నారు. మెడికల్, హెల్త్ విభాగాల వారు తగిన విద్ధంగా సన్నద్ధం కావాలన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, ఔషధాలు, పడకలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ విభాగాలు తమ ఎక్విప్‌మెంట్ పనితీరు సరి చేసుకోవాలన్నారు. మొత్తం ప్రక్రియకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఓ నోడల్ సెంటర్‌గా ఉంటుందన్నారు. మొత్తం ప్రక్రియ కమాండ్ కంట్రోల్ సెంటర్ సీసీ కెమెరా దృశ్యాల ద్వారా మానిటరింగ్ జరుగుతుందన్నారు.

# ఆపరేషన్ సిందూర్.. రేపు ఆల్ పార్టీ మీటింగ్



**న్యూఢిల్లీ** పెహల్‌గామ్ ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో భారత్ ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. రేపు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. రేపు ఉదయం 11 గంటలకు ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా తెలిపాయి. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సహా సీనియర్ మంత్రులు పాల్గొంటారు .ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ గురించి ప్రతిపక్ష నాయకులకు వివరించనున్నారు.

అదేవిధంగా జాతీయ భద్రత విషయాలపై కూడా చర్చించనున్నట్లు తెలిసింది. మరోవైపు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలిశారు. బుధవారం మధ్యాహ్నం రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్న ప్రధాని.. ముర్ముతో కాసేపు భేటీ అయ్యారు. పాక్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. సరిహద్దు వద్ద తాజా పరిస్థితి, ప్రభుత్వ చర్యలను రాష్ట్రపతి ముర్ముకు వివరించారు.

# ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొని వ్యక్తి మృతి.. ఊట్కూర్‌లో విషాదఛాయలు




**ఊట్కూర్ :** ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు పక్కన నిలిపిన వద్ద ట్రాక్టర్‌ను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందాడు. మంగళవారం రాత్రి నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం ఓబులాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో జరిగిన ఘటన వివరాలను స్థానికులు, పోలీసులు వెల్లడించారు. మండలంలోని శ్రీరాంనగర్ వీధిలో నివాసం ఉంటున్న కంసాని రాజు(40) నారాయణపేట పట్టణ సమీపంలోని హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ద్విచక్ర వాహనంపై హోటల్ కు వెళ్లి రాత్రివేళ స్వగ్రామానికి తిరిగి వస్తుండగా గాయత్రి రైస్ ఇండస్ట్రీకి వద్ద లోడుతో వచ్చిన వాహనాలు మెయిన్ రోడ్డుపై బారులు తీరాయి. ద్విచక్రవాహనదారుడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రాలీని వెనక వైపు నుంచి బలంగా ఢీ కొట్టాడు. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే రాజు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, నలుగురు కూతుళ్లు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లి రాత్రివేళ స్వగ్రామానికి తిరిగి వస్తుండగా గాయత్రి రైస్ ఎస్సై కృష్ణంరాజు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట జిల్లా దవాఖానకు తరలించామన్నారు. రాజు మృతితో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండన్ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం, కొక్కు శంకర్ తదితరులు పరామర్శించారు.

# శత్రుమూకలను తుడిచిపెట్టేసిన సూసైడ్ డ్రోన్స్..!

## ఆకాశంలో డేగలా నిఘా వేసే వీటి ప్రత్యేక ఏంటంటే..?

న్యూఢిల్లీ పహల్గాం ఉగ్రవాద దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా బుధవారం పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. భారత్ సూసైడ్ డ్రోన్స్‌ని ఈ దాడికి ఉపయోగించింది. భారత సైన్యం, వైమానిక దళం, నావికాదళం సమన్వయంతో పని చేసి ఉగ్రవాద స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. దాడి కోసం ఉగ్రవాద స్థావాల గురించి నిఘా సంస్థలు సమాచారం అందించాయి. ఈ మొత్తం ఆపరేషన్‌ని భారత సరిహద్దు నుంచే నిర్వహించింది. అయితే, దాడుల్లో ఆత్మాహుతి డ్రోన్లను వినియోగించినట్లు సమాచారం. వీటిని లాయిటరింగ్ మ్యూనిషన్స్‌గానూ పిలుస్తారు. ఈ డ్రోన్లు లక్ష్యాలను గుర్తించి, వాటిపై విరుచుకుపడతాయి.సూసైడ్ డ్రోన్స్ అంటే.సూసైడ్ డ్రోన్స్‌ని కామికేజ్ డ్రోన్స్ అని పిలుస్తారు. ఇవి మానవ రహిత వైమానిక ఆయుధాలు. లక్ష్యం మేరకు ఆకాశంలో ఎగురుతూ కమాండ్ అందిన వెంటనే శత్రువుల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం వీటి ప్రత్యేకత. ఈ డ్రోన్లు ప్రాణ నష్టం నివారించడంలో సహాయపడుతాయి. వీటికి ప్రత్యేకమైన



నిఘా సామర్థ్యం ఉంటుంది. తద్వారా శత్రు లక్ష్యాలను ఖచ్చితంగా ఛేదించవచ్చు. సూసైడ్ డ్రోన్ల పరిమాణం, పేలోడ్, వార్ హెడ్ మారుతూ ఉంటుంది. లోయిటింగ్ మందుగుండు సామగ్రిని ఒకేసారి మాత్రమే ఉపయోగిస్తారు. ఎందుకంటే అవి పేలిపోయి టార్గెట్‌ని ధ్వంసం చేస్తాయి. సూసైడ్ డ్రోన్లను మొదట 1980లో ఉపయోగించారు. 1990, 2000 సంవత్సరాల్లో వీటి వాడకం పెరిగింది. యెమెన్, ఇరాక్, సిరియా, ఉక్రెయిన్ యుద్ధాల్లో ఈ డ్రోన్లను ఎక్కువగా ఉపయోగించారు. 2021 సంవత్సరంలో వాణిజ్య నౌకలను కూడా ఆత్మాహుతి డ్రోన్లు టార్గెట్ చేస్తున్నాయి.పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావలపై దాడులు..ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్‌లోని భారత్ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యం చేసుకుంది. బహావల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ స్థావరాలు, మురిద్కేలోని లష్కరే-ఎ-తోయిబా స్థావరాలు, చక్ అమ్రు, సియాల్‌కోట్, భీంబర్, గుల్పూర్, కోట్లి, బాగ్, ముజఫరాబాద్ ప్రాంతాలు ఉన్నాయి. అయితే, సైనిక స్థావరాలపై మాత్రం భారత్ దాడి చేయలేదు. బుధవారం తెల్లవారుజామున 1.44 గంటలకు ఆపరేషన్ సిందూర్ గురించి రక్షణ మంత్రిత్వ శాఖ సమాచారం ఇచ్చింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 22న పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ నేపాలి పౌరుడు ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 29న త్రివిధ సైన్యాధిపతులు, సీడీఎస్, జాతీయ భద్రతా సలహాదారు సహా సీనియర్ మంత్రులతో జరిగిన సమావేశంలో సైన్యానికి పూర్తిగా స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

# జీహెచ్ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో 'స్కేటింగ్' శిక్షణ

హైదరాబాద్, మే 07 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతి సంవత్సరం సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణ ద్వారా విపరీతమైన ప్రజాదరణ పొందుతోంది. 6 నుండి 16 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రసిద్ధ క్రీడల్లో ప్రాథమిక నైపుణ్యాల బోధనకు విస్తారమైన అవకాశాలను అందిస్తుంది. జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ విభాగం 44 క్రీడా విభాగాల్లో విస్తృత శ్రేణి కార్యకలాపాలను నిర్వహిస్తుంది. వీటిని 29 మల్టీ-స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, 13 స్విమ్మింగ్ పూల్స్, 521 ప్లే గ్రౌండ్‌లలో నిర్వహిస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతి సంవత్సరం సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణ ద్వారా విపరీతమైన ప్రజాదరణ పొందుతోంది. 6 నుండి 16



సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రసిద్ధ క్రీడల్లో ప్రాథమిక నైపుణ్యాల బోధనకు విస్తారమైన అవకాశాలను అందిస్తుంది. ఈ శిబిరాలకు 77 మంది పార్ట్-టైమ్ కోచ్‌లు, 76 మంది స్విమ్మింగ్ కోచ్‌లు-కమ్-లైఫ్‌గార్డ్‌లు అలాగే జీహెచ్ఎంసీ ఆరు జోన్లలో దాదాపు 800 మంది గౌరవ కోచ్‌లు మద్దతు ఇస్తున్నారు.సమ్మర్ కోచింగ్ క్యాంప్ 2025లో స్కేటింగ్ శిక్షణజీహెచ్ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో రోలర్ స్కేటింగ్ అత్యంత ప్రజాదరణ పొందింది. గ్రేటర్ హైదరాబాద్ అంతటా 915 కేంద్రాల్లో నిర్మాణాత్మక రోలర్ స్కేటింగ్ లో శిక్షణను అందిస్తుంది.సమయం : ఉదయం 6:15 నుండి 8:15 గంటల వరకుక్ష్యం : వేసవి సెలవుల్లో పిల్లలలో శారీరక శ్రమ, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం అలాగే విద్యా ఒత్తిడిని తగ్గించడం.స్కేటింగ్ కోసం నమోదు

# ప్రపంచ స్థాయిలో రాష్ట్రం పరువు తీసేలా సీఎం వ్యాఖ్యలు : ఎర్రబెల్లి

రాయపర్తి : ప్రపంచ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర పరువు ప్రతిష్టలను మంటగలిపేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలో వ్యాఖ్యలు చేస్తున్నారనిమాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి మండల పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగిన మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో సుదీర్ఘ కాలం పాటు అలు పెరగని పోరాటాలు చేశారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వంలో గత పదేళ్లు ఇష్టపడి బాగు చేసుకున్నామని చెప్పారు.పరిపాలనపరంగా ఎటువంటి అనుభవం లేని సీఎం రేవంత్ రెడ్డి అహంకారంతో వ్యవహరిస్తూ రాష్ట్ర పరువును తీస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిపాలన చేతకాని పక్షంలో సీఎం రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్రం ప్రపంచ స్థాయిలో అనేక అవార్డులను కైవసం చేసుకున్న



విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో భవిష్యత్తులో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా గులాబీ జెండాను గుండెలకు హత్తుకునేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు.మండలంలోని అన్ని గ్రామాలలో గులాబీ సైనికులంతా ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిందిగా కోరారు. జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తు, గ్రామపంచాయతీలన్నింటిపై గులాబీ జెండాలను ఎగరవేసేందుకు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుడిపూడి గోపాలరావు, పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, గారె నర్సయ్య, కర్ర రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల జాడ లేకుండా భారత్ మరింత గట్టిగా బుద్ధి చెప్పాలి : పహల్గాం బాధిత కుటుంబ సభ్యులు

అమరావతి : పాకిస్తాన్ ఉగ్ర శిబిరాలపై భారత ఆర్మీ దాడుల పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పహల్గామ్ బాధిత కుటుంబ సభ్యులుస్పందించారు. ఉగ్రవాదుల చేతిలో మరెవరు కూడా ప్రాణాలు కోల్పోకుండా , ఉగ్రవాదులు అనేవారు లేకుండా భారత్ మరింత గట్టిగా బుద్ధి చెప్పాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పై నెల్లూర్‌కు చెందిన మధుసూదన్‌రావు కుటుంబ సభ్యులు మాట్లాడారు .ఘటనలో మరణించిన మధుసూదన్‌రావు తల్లి పద్మావతి మాట్లాడుతూ నా కడుపు కోత ఏ తల్లికి రాకుండా ఉగ్రవాదులను అంతం చేయాలని అన్నారు. తమ కుటుంబానికి ఉగ్రవాదులు తీరని ద్రోహం చేశారని కొడుకును తలుచుకుని రోధించారు.




మధుసూదన్ సోదరి విజయలక్ష్మి , మధుసూదన్ మామ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఉగ్ర స్థావరాలపై దాడులు చేయడం తమ కుటుంబానికి ఊరట కలిగిస్తోందని తెలిపారు. ఇప్పటికీ తమ సోదరుడి మరణం షాక్ నుంచి తేరుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత : మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్

మధిర, మే 07 : ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుందని మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ అన్నారు. ఆడపిల్లను మగపిల్లవాడితో పాటు సమానంగా చూడాలన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని లడక బజార్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మా ఇంటి మణి దీపం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన షేక్ సుభాని, కరిష్మా దంపతులను సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ బాలత్రిపుర సుందరి, సూపర్‌వైజర్లు కె.జ్యోతికుమారి, టి.సుజాత



కుమారి, పి.అన్నపూర్ణ, జె.సత్యవతి, వార్డు ఆఫీసర్ షేక్ గౌషాబేగం, ఆశ వర్కర్ ముంతాజ్, ఏఎన్ఎం వై.లక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య పాల్గొన్నారు.

## స్కాల్ప్, హామర్.. 'ఆపరేషన్ సిందూర్'లో భారత్ వినియోగించిన ఆయుధాలు ఇవే

న్యూఢిల్లీ: పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకున్నది. బుధవారం తెల్లవారుజామున 1 గంట సమయంలో 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు, శిక్షణా కేంద్రాలను భారత యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయి. భారత్ దాడిలో సుమారు వంద మంది ఉగ్రవాదులు మరణించినట్లు తెలుస్తున్నది. భారత వైమానిక దళంతో పాటు, నేవీ, ఆర్మీ కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.కాగా, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ఉగ్రవాద శిబిరాలు, శిక్షణ కేంద్రాలను ధ్వంసం చేసేందుకు భారత్ ఈసారి ఆత్యాధునిక రాఫెల్ ఫైటర్ జెట్స్‌ను వినియోగించింది. అలాగే పాకిస్థాన్ భూభాగం లోని ఉగ్రవాద స్థావరాల ధ్వంసం కోసం స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ అనే ప్రెసిషన్ గైడెడ్ బాంబులను వినియోగించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదుల లక్ష్యాలను నాశం చేయడంతోపాటు పౌరుల ప్రాణనష్టాన్ని నివారించేందుకు ఈ ఆయుధాలు



వాడినట్లు పేర్కొన్నాయి.మరోవైపు స్టార్మ్ షాడో అని కూడా పిలిచే స్కాల్ప్, దీర్ఘ శ్రేణి క్రూయిజ్ క్షిపణి. దూరపు లక్షాల కోసం గాలి నుంచి ప్రయోగించే మిస్సైల్ ఇది. ప్రపంచ వ్యాప్తంగా రక్షణ దళాలు విరివిగా వినియోగిస్తాయి. రాత్రి వేళతోపాటు అన్ని సమయాలు, వాతావరణ పరిస్థితుల్లో వినియోగించవచ్చు. 450 కిలోమీటర్ల రేంజ్ కలిగిన స్కాల్ప్ క్షిపణిలోని నావిగేషన్ సిస్టమ్ ద్వారా ఖచ్చితత్వంతో టార్గెట్‌ను చేధిస్తుంది. బంకర్లు, మందుగుండు సామగ్రి నిల్వల్లోకి చొచ్చుకెళ్లి వాటిని ధ్వంసం చేస్తుంది. ఈ క్షిపణిని యూరోపియన్ కన్సార్టియంఅయినఎంబీడీఏ తయారు చేసింది.

## ఇదిగో ఆధారాలు.. 'ఆపరేషన్ సిందూర్' రిలీజ్ చేసిన ఆర్మీ

న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకున్నది. బుధవారం తెల్లవారుజామున 1 గంట సమయంలో 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు, శిక్షణా కేంద్రాలను భారత యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయి. ఎంపిక చేసిన ఉగ్రవాద లక్ష్యాలపై భారత్ దాడి చేసిందని కల్నల్ సోఫియా ఖురేషి మీడియా సమావేశంలో తెలిపారు. కేవలం 23 నిమిషాల్లో నిర్ధేశిత లక్ష్యాలను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయని వివరించారు. సుమారు వంద మంది ఉగ్రవాదులు మరణించి ఉంటారని అంచనా వేశారు.కాగా, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని బహవల్‌పుర్‌లో ఉన్న జైషే ఈ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం, ముర్ధికేలోని లష్కరే తోయిబా బేస్ క్యాంపు, శిక్షణ కేంద్రం, కోట్లీలోని సూసైడ్




బాంబర్ ట్రైనింగ్, టెర్రర్ లాంచ్ బేస్, గుల్పూర్‌లోని ఉగ్రవాదుల లాంచ్‌ప్యాడ్, సవాయిలోని లష్కరే శిబిరం, సర్జల్, బర్నాలాలోని ఉగ్రవాదుల చొరబాటు కేంద్రాలు, మెహమూనాలోని హిజ్బుల్ ముజాహిద్దిన్ ఉగ్రవాద శిబిరం, బిలాల్‌లోని జేషే మహమ్మద్‌కు చెందిన మరో ల్యాంచ్‌ప్యాడ్‌ను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయి. కల్నల్ సోఫియా ఖురేషి ఈ వివరాలను మీడియాకు వివరించారు.


## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

నవాబుపేట : మండల పరిధిలోని ఏక్‌మామిడి గ్రామానికి చెందిన బీజేపీకాంగ్రెస్ ( పార్టీకి చెందిన 30 మంది నాయకులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నవాబుపేట మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి కట్టుగా పనిచేస్తూ పార్టీని మండలంలో విస్తరించడానికి కృషి చేస్తామని అన్నారు.మండల పరిధిలోని ఏక్‌మామిడి గ్రామానికి చెందిన బీజేపీ , కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది నాయకులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి , రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీ విధానాలకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని



సాధించిన నాయకుడు, పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఎనలేని సేవలందించన కేసీఆర్‌కు అండగా ఉంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల భరత్‌రెడ్డి, సలహదారు మందుల విజయ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు పురుషోత్తంచారి, శాంతికుమార్, ప్రచార కార్యదర్శి ఆసిరెడ్డిగారి వెంకట్‌రెడ్డి, యూత్ వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్‌లో మోగిన సైరన్లు..! దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన




హైదరాబాద్, మే 07

పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది.నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించా రు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాప కశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రో ల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షి ంచారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్?డీఓ, మౌలాలి ఎన్?ఎఫ్?సీలో అధికారు లు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు ఈ కార్యక్రమం కొనసాగింది.

## కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రం : లక్ష్మీనారాయణ



కట్టంగూర్, మే 07 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సీఐటీయూ నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో బుధవారం మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగురవేసి ఆయన మాట్లాడా రు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సీఐటీయూ నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో బుధవారం మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగురవేసి ఆయన మాట్లాడారు. గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికుల చట్టాలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు.సీఐటీయూ నిరంతరం కార్మిక, ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, పొన్న అంజయ్య, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురారి మోహన్, వెంకన్న, తవిటి వెంకటమ్మ,

## రఫేల్ యుద్ధ విమానాన్ని పాక్ కూల్చిందా? పీఐబీ ఫ్యాక్ట్ చెక్ ఏం చెప్పిందంటే




న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్‌కు చెందిన రఫేల్ యుద్ధ విమానాన్ని కూల్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు వ్యాపిస్తున్నాయి. రఫేల్ ఫైటర్ జెట్‌కు చెందిన కొన్ని శకలాల ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ వివరణ ఇచ్చింది.సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న ఫోటోలు గతంలో కూలిన మిగ్ 21 ఫైటర్ జెట్‌కు చెందినవని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పేర్కొన్నది. 2021లో పంజాబ్‌లోని మోగా జిల్లాలో మిగ్21 విమానం కూలిన దృశ్యాలు మీడియాలో వైరల్ అవుతున్నట్లు పీఐబీ తెలిపింది. ప్రో పాకిస్తానీ యూజర్లు పోస్టు చేస్తున్న మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పీఐబీ పేర్కొన్నది. ఆపరేషన్ సిందూర్‌లో రఫేల్ ఫైటర్ జెట్ కూలినట్లు కొన్ని ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ వివరణ ఇచ్చింది. సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న ఫోటోలు గతంలో కూలిన మిగ్ 21 ఫైటర్ జెట్‌కు చెందినవని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పేర్కొన్నది.పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్పీఆర్ విభాగం తప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్నట్లు పీఐబీ ఆరోపించింది. భారతీయ యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు, భారతీయ ఆర్మీ బేస్‌లపై దాడి చేస్తున్నట్లు వచ్చిన వార్తలను పీఐబీ ఖండించింది. భారతీయ సైనిక దళాలను తప్పుడు సమాచారంతో టార్గెట్ చేస్తున్నట్లు పీఐబీ తెలిపింది. ఇండియన్ బ్రిగేడ్ ప్రధాన కార్యాలయం ధ్వంసమైనట్లు, శ్రీనగర్ ఎయిర్‌బేస్‌పై దాడి జరిగినట్లు వస్తున్న వార్తలను ఇండియా ఖండించింది.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ లో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు మృతి





**మేడ్చల్ జవహర్ నగర్ :**మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డంపింగ్ యార్డ్ లో దారుణం చోటు చేసుకుంది ఉత్తరప్రదేశ్ కి చెందిన ముగ్గురు కార్మికులు దుర్మరణ పాలయ్యారు.రామ్కీ డంపింగ్ యార్డ్ లో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరిని శ్రీకర హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.

పవర్ ప్లాంట్ కు సంబంధించిన లిఫ్ట్ లో పని చేస్తుండగా ఒకసారి గా కుప్ప కూలిన పొగగొట్టం.పవర్ ప్లాంట్ వేడి తట్టుకోలేక మిషనరీ లోపంతో లిఫ్ట్ కూలినట్టు సమాచారండంపింగ్ యార్డ్ కార్మికులు భయాందోళనతో ప్లాంట్ పనులు నిలిపివేశారు మరికొందరికి గాయాలు అయినట్లు తెలిసింది ..

# విద్వేషాలు రచ్చకొట్టే విధమైన మెసేజ్ లు ఫార్వర్డ్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ ., అన్నారు..



**తిరుపతి జిల్లా.:**పాకిస్తాన్ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేస్తే చర్యలు తప్పవు. అంతేకాకుండా పోస్ట్ చేసిన ఆడియో, వీడియో మెసేజ్ ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న తరువాతవ మాత్రమే గ్రూపులలో షేర్ చేయాలి. అలా కాకుండా మెసేజ్లను ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది.అలా కాకుండా పోలీస్ వారి ఆదేశాలను ఉల్లంఘించి అవాస్తవమైన, విద్వేషపూరితమైన మెసేజ్లను, ఆడియో, వీడియోలను షేర్ చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడము.

# చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా అవార్డు ప్రధానోత్సవం





**కొండపాక మండల్ :**రాష్ట్ర వ్యాప్తంగా దళిత సామజిక వర్గంలో విశిష్ట సేవలు అందించిన పలువురు దళిత నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందించే దళిత రత్న అవార్డులను రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆధ్వర్యంలో జరుగుతున్న అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య కు బుధవారం రోజు' దళిత రత్న' అవార్డు అందించారు.ఈ సందర్బంగా నర్సయ్య మాట్లాడుతూ నా సామజిక ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి నాకు ఈ అవార్డు ప్రధానం చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజానర్సింహా , ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం లకు ధన్యవాదాలు తెలిపుతున్నా అన్నాడు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఏర్పుల రామకృష్ణ, టీచర్ కోరబోయిన కనకయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ తో పాటు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ సమావేశం.... తిరుపతి జిల్లాలో....



**తిరుపతి జిల్లా:** ఏపీడబ్ల్యూ జేఎస్ ఆధ్వర్యంలో జర్నలిస్టు అందరికి సన్మానంద ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య 11వ రాష్ట్ర మహా సమావేశం తిరుపతిలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమని వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు లోకేష్ సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నో సమస్యలను పాత్రికేయులందరూ కలంతో అధికారుల దృష్టికి తీసుకెళ్తూ మరియు తిరుపతి జిల్లా అభినందిస్తూ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్షులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంచిర్యాల లో మే 10 ,11 తేదీ లలో జరిగే న్యాయవాదుల రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**నేరేడుచర్ల :**న్యాయ వాదులు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు సూర్యాపేట జిల్లా నాయకు లు ప్రముఖ న్యాయవాది లాయర్ విశ్వనాథ్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) ఆధ్వర్యంలో మే 10 11 తేదీలలో మంచిర్యాల లో నిర్వహించే రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల కు హాజరై జయప్రదం చేయాలి అని ఆయన కోరారు ముఖ్యమైనటువంటి అంశాలపై ఎలక్ట్రా నిక్ ఎవిడెన్స్, ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్, ప్లీడింగ్ అండ్ డ్రాఫ్టింగ్స్, నూతన చట్టాలపై అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుంద ని ఆయన పేర్కొన్నారు నిరంతరం కేసుల పరిష్కారం కోసమే కాకుండా వృత్తికి సంబంధించి నైపుణ్యాల అధ్యయనం మరియు సమాజం అధ్యయనం కూడా ముఖ్యమే నని లాయర్ విశ్వనాథ్ చెప్పారు కావున న్యాయవాదులు తరతమ భేదం లేకుండా సూర్యాపేట జిల్లాలో ఉన్న అన్ని కోర్టుల నుండి అధిక సంఖ్యలో హాజరై ఈ శిక్షణా తరగతులను ఉపయోగించుకొని వృత్తి నైపుణ్యతను పెంపొందించు కోవాలని అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీ విజయవంతం

### కన్వీనర్ పాస్టర్ అశోక్ పాల్ వెల్లడి





. **ఉమ్మడి వరంగల్:** గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన శాంతి ర్యాలీ విజయవంతం అయ్యిందని ర్యాలీ కన్వీనర్ పాస్టర్ అశోక్ పాల్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో హత్య గావించ బడ్డ పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్, కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటక మృతుల జ్ఞాపకార్థం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా క్రిస్టియన్ సోదరులు పాస్టర్లు సంఘ కాపరులు నగరవాసులు శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం శాంతి ర్యాలీ కన్వీనర్ అశోక్ పాల్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను తీవ్రంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారతదేశం లౌకిక రాజ్యమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం హిందూ ముస్లిం క్రైస్తవ మతస్తులు ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలని మతాలు వేరు ఐన దేవుడు ఒక్కడే నని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్క భారతీయుడు సైనికుని గా పని చేయాలని కోరారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఏసుప్రభు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టరల్ సెంటర్ ఫాదర్ తాటికొండ జోసెఫ్ క్రిస్టియన్ సోదరులు సోదరీమణులు పాస్టర్లు సంఘ కాపరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి పొన్నం

### దుద్దెడ టోల్గేట్ నుంచి సిద్దిపేట కలెక్టరేట్ వరకు బస్సులో ప్రయాణం





. **కొండపాక మండల్ :**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్ణయం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది, బుధవారం దుద్దెడ టోల్గేట్ నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు కరీంనగర్ డిపో ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణం చేశారు. మంత్రి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి తమ సమస్యలను అడిగి తెలుసుకోవడంపై ప్రయాణికుల వర్షం వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ముచ్చటించారు,వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు, మహి లక్ష్మి పథకాల ద్వారా మహిళలకు ఆర్టిసి లో అందుతున్న ఉచిత ప్రయాణం పై ఆరా తీశారు. ఉచిత ప్రయాణం పై మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళా ప్రయాణికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు, కరీంనగర్ డిపో కి చెందిన ఎక్స్ప్రెస్ బస్సు లో చాలావరకు మహిళ ప్రయాణికులు ఉండడంతో మహాలక్ష్మి పథకాన్ని మహిళా ప్రయాణికులు చాలా బాగా ఉపయోగించు కుంటున్నారని తెలిపారు, ఆర్టీసీ కి ప్రతినెల ప్రభుత్వం 330 కోట్లు చెల్లిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ నీ నిర్వీర్యం చేస్తా తాము ఆర్టీసీని నిలబెట్టామని తెలిపారు, ఆర్టీసీ కొత్త బస్సులు కొనుగోలు చేశామని దేశానికి తెలంగాణ ఆర్టీసీ రోల్ మోడల్ గా నిలుస్తుంది అన్నారు, తమకు బస్సులో ఉచిత ప్రయాణం వల్ల చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు, విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకోవాలని సూచించారు, అనంతరం ఆర్టిసి డ్రైవర్ కండక్టర్ తో మాట్లాడుతూ ఆర్టీసీ సమస్యల పరిష్కారం చేస్తామని, మొన్న జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో కూడా చెప్పామన్నారు. సమ్మెపై వెనక్కి తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసినందుకు ఆర్టీసీ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభ వున్న తమ పిల్లలను తల్లి దండ్రులు మరింత ప్రోత్సహించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్



**వరంగల్ జిల్లా** ప్రతిభ వున్న పిల్లల పట్ల వారి తల్లి దండ్రులు ప్రోత్సహించి పిల్లల అభ్యున్నతికి కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదిం చుకున్న ఎస్.ఐ కుమారుడిని వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అభినందించారు. హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా పని చేస్తున్న దామెరుప్పుల దేవేందర్ తనయుడు మాస్టర్ దామెరుప్పుల అక్షిత్ రవీంద్ర ఠాగూర్ వ్రాసిన "వేర్ ది మైండ్ ఈజ్ విట్ అవుట్ ఫీయర్" రచనను ఏడు భాషల్కైన తెలుగు, కన్నడ, హిందీ, బెంగాలి, మరాఠి తో పాటు ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో మూడు నిమిషాల పది గడియల్లో కంఠస్థంతో అనర్గళంగా చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించాడు. ఈ సంస్థవారు ఇటీవల మాస్టర్ అక్షిత్ పేరును ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ నమోదు చేసినట్లుగా జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మాస్టర్ అక్షిత్కు అందజేసారు.

ఈ సందర్బంగా అక్షిత్ సాధించిన ఘనతను పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా తిలకించి మాస్టర్ అక్షిత్ తో పాటు తల్లిదండ్రులు దేవేందర్, స్వప్న, మెంటర్ కోమనేని రఘును పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణ భాగంగా పోలీసు లు బీజీగా వున్న తమ పిల్లల అభ్యున్నతి కొసం కొద్ది సమయాన్ని కేటాయిస్తూ తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో నిలుపుతున్న పోలీస్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఘనంగా అగ్గిపిడుగు అల్లూరి వర్ధంతి

### నివాళులర్పించిన బీసీ నేత ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల :**తెల్లదొరలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసిన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి జరుపుకుంటు న్నామని మన్యం ప్రజల జీవన స్థితిగతులను చూసి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విప్లవం మొదలు పెట్టారని అమాయకు లైన మన్యం ప్రజలను చేరదీసి వారిని చైతన్య పరచి తెల్లదొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని రగిలించి వారి గుండెల్లో నిద్రపోయాడని, తెలుగు రాష్ట్రాల్లో విప్లవ శంఖం పూరించిన తొలి తెలుగు వీరుడు ఆంధ్ర శ్రీ అల్లూరి సీతారామరాజు అని ఆయన గుర్తు చేసుకున్నారు. బ్రిటిష్ పాలకుల అకృత్యాలను ఎండగట్టి, బ్రిటిష్ వారు ఈ దేశం నుంచి వెళ్లిపోవాలని సింహ గర్జన చేసి 27 సంవత్సరాల నిండు యవ్వనంలో భరతమాత స్వేచ్ఛ స్వతంత్ర కోసం విలువైన తన ప్రాణాలను త్యాగం చేశాడని, నేడు భారతదేశంలో ఉన్న ప్రతి యువకుడు అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆ మహనీయులు బాటలో ప్రయాణించి వారు చేసినత్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర ఫలాలు కొంత మంది బడా కాంట్రాక్టర్లకు...కార్పొరేషన్ శక్తులకు నేటి పాలకు లు ధారపోస్తున్నారనే విషయాన్ని తెలియజెప్పాలని, ఆ మహనీయుల త్యాగంతో ఏర్పడ్డ ఈ స్వతంత్ర భారతాన్ని మళ్ళీ కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు నల్ల చట్టాలు చేస్తూ, మరోపక్క పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసి నాలుగు కోడ్ లుగా విభజించారని, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి కార్మిక నాయకుడు అనగంటి మీనయ్య ఎర్రమళ్ళ శ్రీనివాస్, పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు

### టీపీసీసీ పరిశీలకులు, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, జాతీయ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వరప్రసాద్



**మెదక్ జిల్లా చేగుంట మే 07:**కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పని చేసే వారికే ప్రాధాన్యత అనీ, పార్టీలో సంస్థాగత పదవులు వస్తాయని టీపీసీసీ పరిశీలకులు, రాష్ట్ర తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జాతీయ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వరప్రసాద్ అన్నారు. బుధవారం ఒక ప్రవేట్ ఫంక్షన్ హాల్లో చేగుంట, నర్సింగ్, ముఖ్య కార్యకర్తల కాంగ్రెస్ పార్టీ నిర్మాణ సంస్థాగత సన్నాహక సమావేశాలు చేపట్టారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ పదవులు ఆశించే వారు గ్రామ ,మండల, బ్లాకు, పట్టణ పదవుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని వారి విన్నతులు పార్టీ అధిష్టానానికి నివేదిస్తామన్నారు. పదవులు ఇచ్చేది పార్టీఅధిష్టానమేనన్నారు. పదవుల నియామకంలో పారదర్శకతోనే వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. పీసీసీ, ఏ ఐ సీ సీ సూచనల మేరకే పార్టీపదవులుప్రకటించబడతాయన్నారు. ఈ విషయాన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రహించాలన్నారు.

మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని 7.5 0 లక్షల కోట్లుఅప్పుల ఊబిలోకి నెట్టివేశా రని అన్నారు. కేసీ ఆర్ కు ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సీనియర్లకే పార్టీ అధిష్టానం సంస్థాగత పదవులు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలి అన్నారు. ఈ సమావేశంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, చేగుంట / నర్సింగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతికి ఘన నివాళి..



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** వేసవి విజ్ఞాన తరగతు ల 10వ రోజు మర్రిపాడు గ్రంధాలయం లో స్వాతంత్ర సమరయోధుడు దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించడమైనది అనంతరం హాజరైన విద్యార్థులచే మహనీయుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలను చదివించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి గ్రంథం వారు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు తదుపరి ఆంగ్లంలో రైడిల్స్ లాజికల్ రీజనింగ్ స్పోకెన్ ఇంగ్లీష్ పై అవగాహన కల్పించడం అయింది. అనంతరం లెమన్ అండ్ స్పూన్ స్కిప్పింగ్ వ్యాయామ ఎక్సర్సైజులు నిర్వహించడమైనది.

# మిరియాలకు పద్మశ్రీ రావడం గర్వకారణం

**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**పశ్చిమ గోదావరి జిల్లా బ్యూరో:** (తాడేపల్లి గూడెం) ప్రముఖ బుర్రకథ కళా కారుడు న ్ వ ర్గీ య ్ ం మిరియాల అప్పా రావు పద్మశ్రీ అవార్డు రావడం నియోజకవర్గానికి గర్వకారణం ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొ న్నారు. పట్టణానికి చెందిన అప్పారావు కేంద్ర ప్రభుత్వం 2025 కి పద్మశ్రీ అవార్డు ను ప్రకటించింది. ఆయన బదులు వారి కుమార్తె ఎడవెల్లి శ్రీదేవి అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి ఆమెను ఘనంగా సత్కరించారు.మిరియాల అప్పారావు భారతదేశ కీర్తి పతాకాలను ఎగుర వేశారని అటువంటి వ్యక్తి నియోజకవర్గంలో ఉండటం ఆనందంగా ఉందన్నారు.రాష్ట్రపతి చేతుల మీదగా పద్మశ్రీ అవార్డు గ్రహీతగా ఎన్నిక అయిన వారు అకాల మృతి చెందడంతో వారి కుమార్తె శ్రీదేవి ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారని అన్నారు.

# రాష్ట్రస్థాయి అవార్డు ఎంపికైన కలెక్టర్ నాగరాణి



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు చదలవాడ నాగరాణి అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా 2023-24, 2024-25 సంవత్సరాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం 11గంటలకు విజయవాడ రాజ్ భవన్లో నిర్వహించే ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ నుంచి ఆమె అవార్డును స్వీకరిస్తారు.కలెక్టర్ రాష్ట్రస్థాయిలో రెండు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవార్డులను పొందడం ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# కోటనందూరు గ్రామంలో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా....



**కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజవర్గం కోటనం దూరు మండలం కోటనందూరు గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వెలగా వెంకట గంగాధర రంగనాయకులు, సతీమణి వెంకట పద్మావతి, కాకినాడ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జాయింట్ సెక్రెటరీ మరియు వాసవి క్లబ్ నూతన అధ్యక్షులు వెలగా వెంకట కృష్ణారావు సతీమణి సత్యవేణి ఆధ్వర్యంలో వాసవి మాత 4642వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ పుణ్యా వచనం అమ్మవారికి కుంకుమ పూజ శాస్త్రోక్తంగా వేదమంత్రాలు నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం కోటనందూరు మండల ఆర్యవైశ్య వాసవి మాత భక్తులందరికీ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలగా రాజబాబు, వెలగా వెంకన్న బాబు, కొల్లూరి వీరబాబు, వెలగా కృష్ణారావు, వెలగా శ్రీనివాసు, పోలిశెట్టి శ్రీను, చెక్కా సాయి, కడిమి శెట్టి అప్పారావు, ముత్యాల శ్రీనివాసరావు, పాలూరి తాతీలు, బోనగిరి మురళి, బత్తుల వెంకన్న బాబు, కోటనందూరు మండల ఆర్యవైశ్య సంఘ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు యుద్ధ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన,.





**కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనం దూరు మండలం మండల పరిషత్ ఆవరణలో పాకిస్తా న్ తో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం సూచనల మేరకు కోటనందూరు మండలం లో ప్రజలకు యుద్ధసమయంలో ప్రజలు తీసుకొనే జాగ్రత్తలు మరియు ప్రమాద బారిన పడిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం మొదలగు విషయాలు తెలియపరచటం జరిగినది .ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల తహశీల్దారు , ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎడ్యుకేషన్ సిబ్బంది మరియు పాల్గొన్నారు .

# ధాన్యం దిగుమతుల్లో జాప్యం వద్దు

**పౌరసరఫరాల ఎండి డాక్టర్ జిలాని సాంబూల్**



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** (పెంటపాడు) మిల్లుల వద్ద ధాన్యం బస్తాలను జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఎండి డాక్టర్ మనజీర్ జిలాని శామ్యూల్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన బియ్యం దిగుమతులు పూర్తి చేయాలన్నారు. దర్శిపర్రు రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన సందర్భంలో సాగు వివరాలు, ధాన్యం వివరాలు, గోనే సంచుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో రైతులతో మాట్లాడుతూ కనీస మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరాలను తెలియజేసి, కనీస మద్దతు ధర పొందాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సరిపడా గోనెసంచులను ఇస్తామని, రైతులు అధైర్యపడవలసిన అవసరం లేదని, రైతులు వద్ద ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సహాయ సహకారాలను అందజేస్తుందని తెలిపారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బంది కి గాని, మండల స్థాయి కమిటీ కి గానీ, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 8121676653 లకు గాని తెలియజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు. రైతులను దళారుల ఆశ్రయించి ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని ధాన్యం రైతు సేవ కేంద్రాల్లో విక్రయించుకోవాలని తెలిపారు. తాడేపల్లిగూడెం ఆర్డీఓ కతీబ్ కౌసర్ భానో, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి శివరామ ప్రసాద్, ఇన్చార్జి తహాసిల్దార్ సీతా రత్నం, ఎంఏఓ ఉన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** వేసవికాలంలో సమ యాన్ని వృధా చేయకుండా యువత, విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు బుధవారం ఆయన మిలటరీ మాధవరంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో వేసవి క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిం చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలోని విద్యారంగంలో రాణించా లంటే యువత విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొం దించుకోవాలన్నారు, క్రికెట్, వాలీబాల్,త్రో బాల్, రన్నింగ్, కబడ్డీ, లాంటి క్రీడా పోటీల్లో కృషి, పట్టుదలతో పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి,అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తే ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. సమయాన్ని వృధా చేయకుండా చెడు వ్యసనాలకు పోకుండా గ్రామస్తుల సహకారంతో ఏర్పాటుచేసిన క్రీడా పోటీల్లో పాల్గొని శారీరిక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు, నైపుణ్యం గల క్రీడాకారుల కొరకు వేసవి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు, మానసిక ఒత్తిడిని జయించేందుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు, చిన్నారులకు మనో వికాసం పెంపొందించేందుకు వేసవి సెలవుల్లో పెయింటింగ్, ఫన్నీ గేమ్స్ శిక్షణ అందించాలన్నారు రోజుకు 2 గంటల పాటు యోగా, వ్యాయామం, క్రీడల్లో పాల్గొంటే జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఎంచుకున్న క్రీడల్లో విజయం సాధిస్తే ప్రతీ విద్యార్థి స్పోర్ట్స్ కోటాలో ఉన్నత విద్య,ఉద్యోగ అవకాశాలు సులభతరంగా వస్తాయన్నారు. పాఠశాల ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణాని కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి, క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రికెట్ ఆడి నిర్వాహకులను ఉత్సాహపరిచారు సర్పంచ్ ముప్పిడి సూర్యకుమారి, లక్కోకుల ప్రసాద్, కసే శ్రీనివాస్, దిరుసు మిల్లి అయ్యప్ప, అడ్డగర్ల ప్రసాద్ క్రీడాకారులు కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నా పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించెను -ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బుధవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కొంతమంది తన పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. కొంతమంది తన పేరు చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తాం , ఇతర పనులు చేయిస్తాం అంటూ ప్రజలని మోసం చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందయని ఆయన తెలిపారు. అలాంటి వారు ఎవరైనా వుంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు తన పేరు చెప్పి అలాంటి వసూళ్లకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు తన పేరు చెప్పి బెట్టింగులు, జూదాలు, భూకబ్జాలు, దందాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. పోలవరం నియోజకవర్గ ప్రజలకు నిస్వార్ధంగా తాను సేవ చేస్తూ ఉంటే కొంతమంది తన పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు .తన పేరు చెప్పి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 8978989476 కు వాట్స్ అప్ ద్వారా తనకు తెలియజేయా లన్నారు. అనంతరం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్. జనసేనమండల అధ్యక్షులు పసుపులేటి రాము. వేలేరుపాడు జనసేన అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ. జనసేననాయకులు కోలా మధు . కార్యకర్తలు పాల్గొన్నారు..

# మూడు స్కీములు - ఆరు స్కాములుగా కూటమి పాలన

**: కుట్టు శిక్షణ పేరుతో రూ.150 కోట్లు దండుకునేందుకు సిద్ధమయ్యారు**

**: బీసీలకు న్యాయం చేసింది వైఎస్సార్సీపీ ప్రభుత్వమే**

**: మేకపాటి కార్యాలయంలో వైఎస్సార్సీపీ నేతల మీడియా సమావేశం**



**ఆత్మకూరు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఆ పార్టీ తమ వారికి లబ్ది చేకూర్చేలా అన్ని పథకాలను అమలు చేస్తుందని, దీంతో మూడు స్కీములు, ఆరు స్కాములుగా కూటమి పాలన సాగుతుం దని వైఎస్సార్సీపీ నాయకులు విమర్శించారు. నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరులోని మేకపాటి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా స్కీంలు ఏర్పాటు చేసి బీసీ మహిళలను ఆదుకుంటామని చెప్పి పథకాలను ప్రవేశపెట్టారని, అయితే కుట్టు మిషన్ల శిక్షణ పేరుతో భారీ అవినీతికి తెరలేపారన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ కోసం రూ.221.08 కోట్లు కేటాయించారని, అందులోఒక్కొ మహిళకు శిక్షణ కోసం రూ.3వేలు, మిషన్ కోసం రూ.4300 ఇచ్చారని, ఆ విధంగా చూసుకుంటే రూ.75.06 కోట్లే అవుతుందని, మిగిలిన రూ.154 కోట్లకు లెక్కే లేకుండా పోయిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం లో బీసీలకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఈబీసీ నేస్తం, జగనన్న చేయూత, ఆసరా, అమ్మఒడి పథకాల ద్వారా మహిళలకు ఆర్థికంగా ఆదుకున్నారని పేర్కొన్నారు ఆత్మకూరు పట్టణం, రూరల్ రెండు కేంద్రాలు పట్టణంలోని శిక్షణ అందిస్తున్నాయని, పరిశీలించేందుకు వెళితే అక్కడ 5 నుండి 6 మంది మహిళలే శిక్షణ తీసుకుంటున్నట్లుగా ఉందని,లెక్కల్లో మాత్రం ఎంతో మంది శిక్షణ తీసుకుంటు న్నట్లుగా చూపుతున్నారని,ఇలా అవినీతిమయంగా పాలన సాగు తోందని అన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తే ఇలా ఎందుకు చేశారని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం 45 రోజులకు దాదాపు 360 గంటల శిక్షణ ఇవ్వాల్సి ఉంటే కేవలం 135 గంటలు మాత్రమే శిక్షణ ఇస్తున్నారని, అందులో కూడా ట్రైనింగ్ కిట్ లు ఇవ్వడం లేదన్నారు. టెండర్ల ప్రక్రియలోనూ ప్రి బిడ్ లో మొత్తం 65 కంపెనీలు పాల్గొంటే 56 సంస్థలను ముందే తిరస్కరించారన్నారు. వారికి అనుకూలంగా టెండర్ల ప్రక్రియ చేపట్టారని, దీంతో వారి అవినీతికి మార్గం సుగమమం చేసుకున్నారని విమర్శించారు. ఆత్మకూరు నియోజ కవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తమ కూటమి నేతలు ఏం చేస్తున్నారో గమనించాలని, మట్టి మాఫియాగా ఏర్పడి మైనింగ్ చేస్తూ ప్రైవేట్ లేఅవుట్లకు మట్టిని తోలి లక్షలు సంపాదిస్తున్నారని, ఇంత యధేచ్చగా దోపిడి సాగిస్తున్నారో తెలుసుకోవాలని, అవినీతి ఏ స్థాయిలో ఆత్మకూరులో జరుగుతుందో పరిశీలించా లని అన్నారు. సింహాచలంలోని అప్పన్న గుడి వద్ద గోడ కూలి ఏడు మంది చనిపోయారని, అసలు పిల్లర్లు లేకుండా నిర్మాణం చేయడం,అమాత్యులు, అధికారులందరూ పరిశీలించామని చెప్పిన తరువాత కూడా ఇలాంటి దురదృష్టకర సంఘటన జరగడం, మీ శాఖ పరిధిలో ఇది జరగడం అవినీతికి, దోపిడి అన్ని ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలు అమలుకు నోచుకోలేదు కానీ బీసీలను అడ్డం పెట్టుకుని భారీ దోపిడికి పాల్పడుతోందన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ ప్రధాన కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, మర్రిపాడు కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సీర్సీపీ పట్టణ ఉపాధ్యక్షులు ఆండ్రా సుబ్బారెడ్డి, ముతీవర్ నాయకులు పులిమి రమేష్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, జమీర్ బాష, కొప్పోలు వెంకటేశ్వర్లు, పాలేటి వెంగళరెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ఫోటో : మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ నాయకులు

# ఉచిత వైద్య శిబిరంలో 185 మందికి వైద్య పరీక్షలు



**అరకులోయ:** మండలంలోని బోడి గూడ గ్రామంలో పట్టాసి ఫౌండేషన్ నేతృత్వంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. పట్టాసి ఫౌండేషన్ చైర్మన్ పట్టాసి జగన్నాధ రావు ఆదేశాల మేరకు జరిగిన ఈ వైద్య శిబిరంలో బోడిగూడ గ్రామా నికి చెందిన 185 మంది రోగ బాధితులు వైద్య పరీక్షలు జరిపిం చుకొని ఉచితంగా మందులు అందుకున్నారు ప్రముఖ వైద్యాధికారి రవిశంకర్ ఆధ్వర్యంలో వైద్య బృందం ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి వారి రోగ రుగ్మతను తెలుసుకొని మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధి పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలతో బాధితులకు ఎంతో కొంత ఉపశమనం లభిస్తుందని, చిన్నచిన్న రోగభాధిత సమస్యలకు కూడా ఆసుపత్రికి వెళ్లలేకుండా ఇంటి వద్ద ఉన్న రోగులకు ఇటువంటి వైద్య శిబిరాలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు.బుధవారం పద్మాపురం మేజర్ పంచాయతీ రణజల్లడ గ్రామంలో జరిగే వైద్య శిబిరాన్ని కూడా ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ వైద్య శిబిరంలో పటాస్ ఫౌండేషన్ ప్రతినిధులు జగజ్జీవన్ రావ్,ఏసు పాదం,నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం ఆర్టీసీ డిపో వద్ద మలిశెట్టి అంజయ్య, లక్ష్మీకాంతమ్మ దంపతు లచే ప్రతిష్టింపబడిన శ్రీ భూ సమేత శ్రీ వేంటేశ్వరస్వామి 53వ కళ్యాణ మహొత్సవాలు నేటి నుండి సోమ వారం వరకు నిర్వహిస్తున్నట్లు ఆల య ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కూనిరెడ్డి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త మలిశెట్టి బుధవారం తెలిపారు. ఆల య ప్రధాన అర్చకులు వాడపల్లి వెం కట అనంత కృష్ణమాచార్యులు పర్య వేక్షణలో పెదపూడి గోపాలచార్యుల ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నేటి ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు స్వామివారిని అమ్మవారిని పెండ్లి కుమారునిగా , పెండ్లి కుమార్తెగా అలంకరించి సాయంత్రం శ్రీ రమా సత్యనారాయణ స్వామి కళ్యాణం జరుగుతుంది అన్నారు. శుక్రవారం ఉదయం, సాయంత్రం ప్రధాన హెూమాలు, బలిహరణ, నీరాజని మంత్రపుష్పం, శనివారం ఉదయం, 7 గంటల 30 నిమిషాలకు సర్వ ద్వైత్వ హెూమాలు సాయంత్రం స్వామివారికి పుస్పొత్యవం, ఆదివారం వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం , సోమవారం సాయంత్రం పవళింపు సేవ ఉంటాయన్నారు. మంగళవారం ఉదయం భారీ అన్న సమారాధన నిర్వహిస్తామని భక్తులందరూ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కరుణకు పాత్రులు కావాలని వారు కోరారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**తెలంగాణ రియల్ హీరోస్ అవార్డ్ గ్రహీత ఎస్ఐ శ్రీకాంత్ నీ అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.**



**:నిర్మల్ జిల్లా //** సారంగాపూర్ మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ గత వర్షాకాలంలో 100 డైల్ కి స్పందించి నిండు ప్రాణాలని కాపాడినందుకు జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకున్న సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ ని జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ అభినందించారు. మంచి పనులు చేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ రిపేర్ చేపించాలి

**సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కీ బాలరాజు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఎక్స్రే మిషిన్ రిపేర్ చేయించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ కి ఒక రోగిని వైద్య నిమిత్తం తీసుకెళ్తే డాక్టర్లు చూసి ఎక్స్రేరే తీయాలని చెబుతూ హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ పనిచేయడం లేదని తెలియజేశారని అన్నారు. పేదలు డబ్బులు వెచ్చించి ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లే స్తోమత లేక ప్రభుత్వ హాస్పిటల్ కి వస్తున్నారని అలాంటి వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ పని చేయకపోయినా అధికారులు పట్టించుకోవడంలేదని తక్షణమే ఎక్స్రే మిషన్ రిపేర్ చేయించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ నర్సింగ్ పోస్టులు భర్తీ చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సరైన సౌకర్యాలు కల్పించకపోతే హాస్పిటల్ కి వస్తున్న ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**భైంసా పట్టణంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ జీ నెట్వర్క్ నుండి తెలంగాణ రియల్ హీరోస్ అవార్డ్ గ్రహీత ఇన్స్పెక్టర్ గోపినాథ్ నీ అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.**



**నిర్మల్ జిల్లా //** భైంసా పట్టణంలో ఎస్పీ క్యాంప్ కార్యాల యంలో నిర్వహించినగత వర్షాకాలంలో 100 డైల్ కి స్పందించి నిండు ప్రాణాలని కాపాడినందుకు జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకున్న భైంసా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ నీ జిల్లా ఎస్పీ అభినందించారు బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. షి టీమ్ సిబ్బంది తో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయో మరియు పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమం లో Asp అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు గోపినాథ్, మల్లేష్, ఎస్ఐ లు శంకర్, గణేష్, షి టీమ్ ఇంచార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్ , షి టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు.

# వాసవి మాతకు కుంకుమార్చన



**మద్దూరు, (మే 7) :** వాసవి మాత జన్మదినం సందర్భంగా బుధవారం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మద్దూరు పట్టణ కేంద్రం లోని వాసవి మందిరంలో అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. అలాగే కుంకుమార్చన, పల్లకి సేవ అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కటకం శైలజ విజయ్ కుమార్, శోభారాణి, గాయత్రి, సరస్వతి, సుధా,అరుణ జ్యోతి, శివాని, సుజాత, మీనా తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలతోనే నీటి సంరక్షణ

**-ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు**



**మణుగూరు:** మణుగూరు మే 07 : వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహద పడతాయని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు గడ్డపార చేతపట్టి తన సిబ్బందితో కలిసి నీరు నిల్వలు ఉండే ప్రాంతంలో మూడు అడుగుల మేర ఇంకుడు గుంత తవ్వేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. ప్రధానంగా పల్లపు ప్రాంతం, బోరు బావి, చేతి పంపుల సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తే నీరు భూమిలోకి ఇంకి వేసవికాలంలో కూడా నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ ఇంకుడు గుంతలు నేల స్వభావాన్ని బట్టి, పరిసరాలను బట్టి, నీటి లభ్యతను బట్టీ గుంతల పరిమాణాన్ని నిర్ణయించుకోవాలని తెలియజేశారు.

# ఆన్లైన్ బెట్టింగుల ఊబిలో చిక్కుకోవద్దు

**సులభంగా లోన్లు ఇస్తున్నారని ఆశపడి ఆన్లైన్ లోన్ యాప్ ల వలలో పడొద్దు**
**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచన**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ఆన్లైన్ బెట్టింగుల పేరుతో అత్యాశకు పోయి ఊబిలో చిక్కుకోవద్దని సులభంగా లోన్లు ఇస్తున్నారని ఆశపడి ఆన్లైన్ లోన్ యాప్ ల వలలో పడవద్దని ఈజీ మనీకి అలవాటు పడి ఆన్లైన్ బెట్టింగ్ గేమింగ్ లోన్ యాప్ ల వలలో చిక్కుకొని యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో యువతకు విజ్ఞప్తి చేశారు. సులభంగా డబ్బు వస్తుందని ఆన్లైన్ బెట్టింగులు గేములు పేకాట స్టాక్ మార్కెట్ ట్రేడింగులకు అలవాటు పడి సంపాదనంతా పోయి ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ఒకసారి కొంత మొత్తంలో డబ్బు రాగానే ఆన్లైన్ బెట్టింగ్ రమ్మి వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారని అన్నారు. మొదట్లో కొద్దిపాటి లాభాలు రాగానే కూర్చున్న చోటే పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎంతోమంది ఆన్లైన్ బెట్టింగులు గేములకు బానిసలుగా మారారని తెలిపారు. యువత మాత్రమే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగులు పెద్దవాళ్లు కూడా ఆన్లైన్ జూదం గేమ్స్ బారినపడి అప్పుల ఊబిలో కూరుకుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు. ఆన్లైన్ గేములు ముందుగానే ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయనే విషయాన్ని గ్రహించలేక అనేక మంది మోసపోయి తమ డబ్బులను పోగొట్టుకుంటున్నారని తెలిపారు.

**లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండాలి..**

మనకు అవసరం ఉన్నా లేకున్నా నిమిషాల్లోనే అప్పులు ఇస్తామంటూ వస్తున్న ఆన్లైన్ లోన్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. సులువుగా తమ ఖాతాలోకి సొమ్ము వస్తుందని లోన్ యాప్ ల నుండి అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగుల్లో జూదంలో పోగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చే కంపెనీలు అప్పు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా అమాయకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు. తల్లీదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను నిత్యం గమనిస్తూ ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. బెట్టింగ్ యాప్ లలో లాభాలు వస్తాయన్నది భ్రమ అని గ్రహించాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు వాడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని బాధితులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా ఆన్లైన్ ద్వారా గానీ నేరుగా గానీ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు.

# అవినీతి అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి

**సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కు పాదం**
**ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదు**
**మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్ ఏసీబీకి అందించండి**
**సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం**
**ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం**
**సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**శ్రమకు మారుపేరుగా నిలుస్తూ దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మెడికల్ బోర్డు ప్రక్రియలో అన్ ఫిట్ చేయిస్తామని బదిలీలు జరిపిస్తామని కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని డిప్యూటేషన్లు ఇంటర్నల్ ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థలో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ. 10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో గనుల్లో డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతిపరులపై ఫిర్యాదు చేసేందుకు కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి vig@scclmines.com కు సమాచారం ఇవ్వాలని యాజమాన్యం సూచించింది.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**,ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.**





**నిర్మల్:-** జిల్లా కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. భూ రికార్డులలో పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ భూములు, నిషేధిత జాబితాలో భూములు, సాదాబైనామాలు, హద్దు ల తగాదాలు తదితర సమస్యల పరిష్కారా నికి ఈ సదస్సులు ఉపయోగపడుతున్నాయని వివ రించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలు తెలుసుకుంటున్నామని,ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి దరఖాస్తుకూ రశీదు ఇవ్వాలని, సత్వర విచారణ అనంతరం తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం కల్పించాలని అధికారులను ఆదేశిం చారు. సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ల నిర్వహణపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం సమీపంలోని జొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి కార్యాచరణ వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.**






**నిర్మల్:-**పట్టణంలో మంగళ వారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకం పై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఎకానమిక్ సపోర్ట్ స్కీమ్లను సమర్థవంతంగా అమలు చేయాలని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను మండల స్థాయిలో ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు ప్రాధాన్యత తో పరిశీలించి ఈ నెల 20 తేదీలోగా జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని సూచించారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ ఉన్న యూనిట్లను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసర ముందని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలనకు బ్యాంకులు వేగం గా స్పందించాలని, రోజువారి నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ద్వారా లక్ష్యాలను సాధించవచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అనంతరం మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు, ఇప్పటి వరకు వాటి పరిశీలన స్థితి, బ్యాంకులవారీగా టార్గెట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,ఎల్.డి.ఎం రాంగోపాల్,మండలాల ప్రత్యేక అధికారులు,మున్సిపల్ కమిషనర్లు.ఎంపిడిఓలు, వివిధ బ్యాంక్ అధికారులు,పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణాధ్యాపకులకు గౌరవ వేతనం

**అందజేసిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో వివిధ సింగరేణి కాలనీల సేవా సెంటర్ లలో నిర్వహించిన వృత్తి విద్యాకోర్స్ ల శిక్షణాధ్యాపకులకు బుధవారం సింగరేణి ప్రధానకార్యాలయంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ తన ఆఫీస్ ఛాంబర్ లో గౌరవ వేతన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జివి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సామాజిక భాధ్యతగా సింగరేణి గృహిణులకు పరిసరప్రాంత మహిళలకు ఎన్నో వృత్తి విద్యాకోర్స్ లు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదనీ ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్పొరేట్ ఏరియా పరిధిలోని సుజాతనగర్, హనుమాన్ బస్తి, సింగరేణి హై స్కూల్, హనుమాన్ బస్తి, ఎండి క్వార్టర్స్ లోని మహిళలకు మగ్గం, టైలరింగ్ ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చిన పి.సుజాత, ఏ.ఇందిర, టి.పద్మావతి, ఎస్కే.రహిమున్నీసా, బి.సాయి హర్షిణికి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.వి.కిరణ్ కుమార్ చెక్కుల రూపంలో పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ అహ్మద్ షరీఫ్ శిక్షణాధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపియస్



**నారాయణపేట్ జిల్లా** :బుధవారం రోజు మక్తల్ మండల కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని డీఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండ మక్తల్ పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎచ్ సి బలరాం, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ నరేందర్ పాల్గొన్నారు.

## కొరవి వీరభద్రుని దర్శించుకున్న యుఎస్ఎఫ్ఐ వీరబాబు



**కురవి:** మహబూ బాబాద్ జిల్లా కొరవి మండల కేంద్రంలో కొలువుదీరినటువంటి శ్రీ వీరభద్ర సమేత భద్రకాళి దేవస్థానంలో యు ఎస్ ఎఫ్ ఐ వీరబాబు ఆయనతోపాటు హను మాన్ భక్తులు కొరవి వీరభద్రుని దర్శించుకున్నారు అనంతరం పురుషోత్తమ గూడెం హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వీరబాబు మాట్లాడుతూ దేవస్థానంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు రాకుండా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అనంతారం నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వేళలో భక్తుల కోసం ప్రత్యేక బస్సులు కేటాయించాలని రహదారి వెడల్పు చేయాలని భక్తులకు వేసవికాలంలో ఉచిత మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని వారు అన్నారు పూజా కార్యక్రమాలు ముగించుకున్న అనంతరం వీరబాబు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు సురేష్ కైలాసం తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.



:నిర్మల్:–జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంస్థ జిల్లాకు మేనేజర్ ఈడి సిఅసిస్టెంట్ మేనేజర్ ఈడిసి పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు www.nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు జిల్లా మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం రూమ్ నెంబర్ F-5, కలెక్టరేట్ (IDOC)లో సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.ద

## నిహారిక పుష్పాలంకరణ వేడుకలో మండల కాంగ్రెస్ నాయకులు

..చిలువేరు సమ్మి గౌడ్



**కేసముద్రం:** మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామానికి చెందిన మెంచు పద్మ-వెంకన్న గౌడ్ దంపతుల కుమార్తె నిహారిక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి నిహారికను ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలు బహూకరించి చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు తనకి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు.సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కిరణ్,కన్నయ్య,కొండేటి కళాధర్,గౌడిషాల వెంకన్న,సునీత తదితరులు పాల్గొన్నారు.

## భారత్ పంచ్ దెబ్బకి పాకిస్తాన్ పచ్చలైంది ఇది ట్రైలర్ మాత్రమే!

- పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, బీజేపీ యువ నాయకుడు



**షాద్ నగర్ మే07:**ఆపరేషన్ సింధుతో మోదీ నాయకత్వం ఎలా ఉంటుందో చూపించాం –ఇది పూర్తిగా యుద్ధం కాదు ఇది ట్రైలర్ మాత్రమే!"పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ: 'భారతదేశం శాంతికాముక దేశం. కానీ శాంతిని అడ్డుకోవాలంటే, శత్రువులకు షాక్ ఇవ్వగల శక్తి కూడా మోదీ పాలనలో ఉంది.పాకిస్తాన్ ఎప్పటికైనా గుర్తుపెట్టుకోవాలి–ఇది 1947 కాదు ఇది న్యూ ఇండియా!పోరబాటుతో మళ్లీ అడుగు పెడితే ట్రైలర్ కాదు, పూర్తి సినిమా చూపిస్తాం!"బీజేపీ యువతగా మేము దేశ భద్రత కోసం తీసుకున్న ఈ చర్యకి మోడీ కి శతశత నమస్సులు. తెలియజేస్తున్నాం పాక్ గుండెల్లో బాంబే పేల్చినది.దేశం ముందు, దేశ భద్రత విషయంలో సున్నా తేడా ఉండదు. దేశంపై కన్నేసిన ప్రతి శత్రువుకు ఒక్క సమాధానం – మోదీ స్టైల్ దెబ్బ!మేము దేశంతో ఉన్నాం మోదీ గారి నిర్ణయాలతో ఉన్నాం భారత్ గర్వపడేలా నిలుస్తాం!"మోదీ నాయకత్వం వెనక – మేము ఎప్పుడూ రెడీ!

# దెబ్బకి దెబ్బ తీసిన నా భారత సైనికులకు నా సెల్యూట్

బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య




**షాద్ నగర్ మే06:**రాత్రి భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణం అయింది. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న మన భారత ఆర్మీ జవాన్లకు బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లి ఇంచార్జ్ అందే బాబయ్య హృదయ పూర్వక అభినందనలు మరియు ఘన సెల్యూట్ తెలియజేశారు.మన దేశ ఆర్మీ తలుచుకుంటే చాలు పాకిస్తాన్‌ను చీమల మాదిరిగా నలిపేయగలదు.ఈ ఆపరేషన్ దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చింది భారతం మౌనంగా ఉంది అంటే బలహీనత కాదు సహనం!ఆ సీమ దాటి వచ్చిన ప్రతిసారీ దెబ్బకి దెబ్బ తగలటం ఖాయం!పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారత్ ఊరు కోదు.మోదీ లాంటి ధీర నాయకుడు ఉన్న దేశాన్ని పరీక్షించే ధైర్యం ఎవరికీ ఉండకూడదు.పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలకు ఇదే గట్టి హెచ్చరిక:భారత్ కన్నెత్తి చూసిన ప్రతి శత్రువు మట్టిలో కలవాల్సిందే!ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు నిలుస్తున్న ఈ తరుణంలో మన దేశ భద్రత, సమగ్రతపై ఎవరు యత్నించినా వారి ఆఖరి గాలి భారత్ నుంచే ఊదిపోవడం ఖాయం.

## ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



**నిర్మల్:**-జిల్లాలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని, పలు మండలాల్లో ఆక్రమణకు గురైన కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను గుర్తిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు మండలాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేసిన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత ఆరు నెలలుగా జిల్లాలోని వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న ఆక్రమణల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఈ భూములు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలంలో 35.03 ఎకరాలు (రూ.5.77 కోట్లు), భైంసా మండలంలో 18.31 ఎకరాలు (రూ.2.07 కోట్లు), నర్సాపూర్(జి) మండలంలో 16 ఎకరాలు (రూ.2.04 కోట్లు), లోకేశ్వరం మండలంలో 12.25 ఎకరాలు (రూ.1.34 కోట్లు) మొత్తం 82 ఎకరాలలు అన్యాక్రాంతం అయిన కోట్లాది విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకు న్నామని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణదారులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వ భూముల ఆక్రమణల గుర్తింపు ప్రక్రియ పలు మండలాలోని 260 ఎకరాలలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రెవెన్యూ, అటవీ భూములు, చెరువు శిఖం భూములు, సాగునీటి ప్రాజెక్టుల కాలువలు తదితర భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగిస్తామని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బీదవారికి ఇల్లు... ఆ కలను నిజం చేస్తున్నాం...

- జాబితాలో పేరు లేని వారు ఆందోళన పడవద్దు
- రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య , మాజీ ఎమ్మెల్సీ బాల సాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కోర్సా ఆనంద్, స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ తాతారావు, డిఎల్పిఓ సుధీర్ కుమార్, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతిథులు,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

**పినపాక:**రానున్న మూడు, నాలుగేళ్లలో రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి అన్నారు. బుధవారం పినపాక మండలం గొట్టెల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిసి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున నిర్మిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ సంక్షేమ పాలన చూసి ఓర్వలేకే తమపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా ఇళ్లు లేక పేద ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడత 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, మలివిడతలో అధికారులు లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు.ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేస్తామని తెలిపారు. అర్హులు కాకపోయిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంపిక చేయరాదని స్పష్టం చేశారు. ఎవరైనా అర్హుల జాబితాలో తప్పులు చేస్తే దానికి బాధ్యత వహించేది సంబంధిత అధికారి మాత్రమే అని మంత్రి హెచ్చరించారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి పార్టీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. ప్రజలకు మంచి చేస్తే కూడా ఓర్వలేక ప్రతిపక్షాల నేతలు విమర్శిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా

## జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు



**నిర్మల్:** పట్టణంలోని బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలాల వారిగా నిరక్షరాస్యుల వివరాలను సేకరించి, వారందరికీ కనీస విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం బాసర మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సహాయంతో నిరక్షరాస్యులను గుర్తించి వారికి విద్య నేర్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, అలాగే మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈవో, ఇతర అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. విద్యా సేవకులుగా స్వచ్ఛందంగా పనిచేసేందుకు చదువుకున్న యువత, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ముందుకు రావాలంటూ అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. బడి మానేసిన వారిని గుర్తించి ఓపెన్ పాఠశాలల్లో చేర్చాలని, చదువురాని వారికి పెద్దల విద్య ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఈవో పి. రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, డిఆర్డిఓ విజయలక్ష్మి, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి తిరుపతి రావు, మెప్మా పిడి సుభాష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, లింబాద్రి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా ఆటో కార్మికులకు వర్తింప చేయాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్



**అశ్వాపురం:**:అశ్వాపురం మండలం,అశ్వాపురం ఆటో స్టాండ్ వద్ద, ఆటో కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం అయినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున హాజరై మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాస పథకాన్ని సిబిల్ స్కోరు ఆధారంగా అమలు చేయడం వలన ఆటో కార్మికులును ఇబ్బందులకు గురవుతారని, ఇప్పటికే బ్యాంకు బాధితులుగా మారిన ఎంతో మంది ఆటో కార్మికుల కుటుంబాలు గతంలో తీసుకున్న లోన్లు, వాటికి సం బంధించిన చెల్లింపులు కట్టని కారణంగా వారి సిబిల్ స్కోర్ దెబ్బ తినడం జరిగింది. ఇప్పుడు అదే సిబిల్ స్కోర్‌ను రాజీవ్ యువ వికాస పథకానికి అర్హతగా మారుస్తే, దాదాపు ఎంతోమంది ఆటో కార్మికుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్ వలన ఆటో కార్మికులకు జీవన ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలను పోషించుకోలేక, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్న ఆటో కార్మికులుకు సిబిల్ స్కోరు వంటి అడ్డంకులను తొలగించాల్సిన అవసరం ఉంది అని, రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అయినా ఆటో కార్మికులను ఆదుకోవాలని,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలలో ఒకటైన మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు ఈ పథకం ద్వారా అయినా వారి కుటుంబాలు మెరుగుపడే విధంగా రాష్ట్ర కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ఏఐటీయూసీ మండల నాయకులు, బోయిళ్ళ రమణయ్య, మాదా రాంబాబు, కొమ్ము రాంబాబు, మడిపల్లి రమేష్, బోయిళ్ళ శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

## భారత్ మాతాకీ జై అంటూ సామాజిక మాధ్యమాల్లో సందేశాలు




**మద్దూరు, (మే 7) :** పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైనికులు దాడి చేయడంతో కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం ఉదయం నుండి ఏ ఇద్దరు కలిసిన ఇదే అంశం గురించి చర్చించుకుంటున్నారు . ఈ సందర్భంగా మద్దూరు పట్టణ కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కూడా పాకి స్తాన్ కు సరైన శాస్తి జరిగిందని మాట్లాడుకుంటున్నారు. భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతిదాడి చేసినందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి , ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న వీర సైనికులకు సామాజిక మాధ్యమా ల్లో అభినందనలు తెలుపుతున్నారు. ముష్కరులు చేసిన దాడులకు ప్రతి దాడులుగా భారత సైన్యం పాకిస్తాన్ కు తిరిగి గట్టి సమాధానం చెప్పినందున పుష్కరుల దాడిలో అమరులైన వారి కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏంటి రవితేజ హీరోయిన్‌తో రామ్ డేటింగా..
## అలా పిలిచి మరింత హీటెక్కించాడుగా..!



మాస్ మహరాజా రవితేజ హీరోయిన్ భాగ్య శ్రీ భోర్సే గురించి తెలుగు ప్రేక్షకులకి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది ఈ చిన్నది. మరాఠి బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే కి తొలి సినిమా భారీ డిజాస్టర్ అయినా అమ్మడు మాత్రం ఓవర్‌నైట్ స్టార్ అయింది. దాంతో ఒక్కసారిగా అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రస్తుతం విజయ్ దేవరకొండ నటిస్తున్నకింగ్ డమ్ , దుల్కర్ సల్మాన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న కాంత వంటి చిత్రాల్లోనూ నటిస్తున్నారు. దీంతో పాటు మరో రెండు చిత్రాలు ఆమె చేతిలో ఉన్నాయి.ఒకవైపు తన గ్లామర్ తో , మరోవైపు డేటింగ్ రూమర్స్ తో భాగ్యశ్రీ ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూ ఉంటుంది.గత కొద్ది రోజులుగా భాగ్య శ్రీ బోర్సే, రామ్ డేటింగ్‌లో జరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. వీరిద్దరూ రాపో 22 సినిమాలో నటిస్తున్నారు. షూటింగ్ సమయంలో వీరి మధ్య ప్రేమ చిగురించిందని అనేక ప్రచారాలు జరుగుతున్నా దానిపై క్లారిటీ లేదు. తాజాగా రామ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా రాపో 22 సినిమాలో భాగ్య శ్రీ ఫోటోని షేర్ చేస్తూ.. హ్యాపీ బర్త్ డే ఏడాది నీకు ప్రేమ, విజయాలు, సంతోషం దక్కుతాయని ఆశిస్తున్నా. అందుకు నువ్వు అర్హురాలివి. అని రామ్ పోస్ట్ చేశారు .ఇప్పుడు ఆ ట్వీట్‌లో అని సంబోధించడం, అలాగే అనే మాటలు అందరలో అనేక అనుమానాలు కలిగిస్తున్నాయి. వీరి మధ్య ప్రత్యేకమైన బంధం ఉండవచ్చని అందుకే అలా షార్ట్ గా కోడ్ లాంగ్వేజ్‌లో ఏదో చెప్పి ఉంటాడని అంటున్నారు. అయితే అంటే భాగ్యశ్రీ బోర్సే అని షార్ట్ గా పిలిచి ఉంటాడు. కానీ కొంతమంది నెటిజన్లు మరోలా ఊహించుకుంటున్నారు. కాగా, మంగళవారం మే6న భాగ్య శ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయా చిత్రాల మేకర్స్ భాగ్యశ్రీ ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భాగ్యశ్రీ భోర్సే ది మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్ ఈమె స్వస్థలం. నటి కాకముందు పలు మోడల్ గా పలు కంపెనీలకు పని చేసింది.

# ఓటీటీలోకి నితిన్ రాబిన్‌హుడ్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!




టాలీవుడ్ యువ నటుడు నితిన్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం రాబిన్‌హుడ్ ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహించగా భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వచ్చింది. ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిశ్రమ స్పందనలను తెచ్చుకుంది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'జీ 5' 'సంక్రాంతి వస్తున్నాం' సినిమాను ఎలా అయితే అటు ఛానల్‌లో, ఇటు ఓటీటీలో విడుదల చేసిందో అచ్చం అలానే రాబిన్ హుడ్‌ని కూడా తీసుకురాబోతుంది. రాబిన్‌హుడ్ టీవీ ప్రీమియర్ మే 10న సాయంత్రం 6 గంటలకు ప్రారంభంకాబోతుండగా.. అదేరోజు లేదా.. తర్వాతి రోజు ఓటీటీలోకి విడుదల చేయబోతుంది చిత్రయూనిట్.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అనాథ అయిన రామ్(నితిన్)ని ఓ పెద్దాయన(లాల్) ఓ అనాథ శరణాలయంలో వదిలిపెట్టి వెళ్తాడు. ఆ శరణాలయంలోనే పెరుగుతుంటాడు రామ్. అయితే.. ప్రభుత్వం నుంచి కానీ.. సంపన్నుల నుంచి కానీ ఆ అనాధాశ్రమానికి ఎలాంటి సహకారం రాదు. పేరు ప్రఖ్యాతులు పెంచుకునేందుకు, పబ్లిసిటీ కోసం ఆ శరణాలయాన్నీ.. అందులోని అనాధల్ని అందరూ ఉపయోగించుకునేవారే తప్ప, ఆ అనాథలకు పట్టెడు అన్నం పెట్టే నాథుడే ఉండడు. దాంతో ఆ శరణాలయాన్ని నడపడమే కష్టమై ఇబ్బందులు పడుతుంటాడు వార్డెన్(శుభలేఖ సుధాకర్). ఆ పరిస్థితులన్నీ గమనించిన రామ్.. సాటి అనాధలకు అండగా నిలవాలనుకుంటాడు. దేవుడు అందర్నీ ఒకేలా పుట్టించాడు.. కానీ ఉన్నవారూ, లేనివారు అనే తారతమ్యాలు మాత్రం మనిషే సృష్టించాడు. ఈ అంతరాలు చెరిగిపోవాలి. అందరూ సమానం కావాలి.. అనే దృక్పథంతో 'రాబిన్‌హుడ్'గా మారతాడు రామ్. ఎవరికీ తెలీకుండా ఉన్నవాళ్లను కొల్లగొట్టి లేనివాళ్లకు పెట్టడం మొదలుపెడతాడు. తన శరణాలయంతోపాటు కనిపించే ప్రతి పేదవాడికీ అండగా నిలుస్తాడు. అలాగే పెరిగిపెద్దవుతాడు. తన శరణాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాడు. అయితే.. సిటీలో జరుగుతున్న దొంగతనాలకు కారణం రాబిన్‌హుడ్ అని పోలీసులకు తెలుస్తుంది. అయితే.. ఆ రాబిన్‌హుడ్ ఎలా ఉంటాడో ఎవరికీ తెలీదు. అతడ్ని పట్టుకోడానికి ఓ స్పెషల్ డ్యూటీగా వైల్డ్‌డాగ్ అని పిలవబడే ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌ని నియమిస్తుంది ప్రభుత్వం. మరి రాబిన్‌హుడ్‌ని ఆ ఆఫీసర్ పట్టుకున్నాడా? అసలు రామ్‌ని శరణాలయ ంలో వదిలిపెట్టిన ఆ పెద్దాయన ఎవరు? సమా జంలో అంత రాలు తొలగిపో వాలి.. అందరూ సమానంగా బ్రతకాలి అనే సిద్ధాంతం అతని మనసులో నా టుకుపోవడానికి కారణం ఎవరు? కథా క్రమంలో రాబిన్‌హుడ్ చేసిన సా హసా లేంటి?ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# రూ.100 కోట్ల క్లబ్‌లో సూర్య 'రెట్రో'



తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన రెట్రో చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు.మే 1న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే మిశ్రమ స్పందనలను అందుకున్న విషయం తెలిసిందే. తెలుగులో ఈ సినిమాకు నెగిటివ్ టాక్ వచ్చిన తమిళంలో మాత్రం మంచి టాక్‌ను తెచ్చుకుంది. తాజాగా ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. గతంలో వచ్చిన కంగువ ఆశించిన విజయం సాధించక పోయినా, రెట్రో మిశ్రమ టాక్‌తో కూడా ఈ స్థాయి వసూళ్లు సాధించడం సూర్య క్రేజ్‌కు నిదర్శనమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. విడుదలైన 7 రోజుల్లోనే వంద కోట్ల క్లబ్‌లో చేరడం పట్ల సూర్య అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# తెరపైకి మరాఠా రాణి అహల్యా బాయి హెూల్కర్ జీవితం



మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా వచ్చిన ఛావా సినిమా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరాఠా యోధురాలైన రాణి అహల్యా బాయి హెూల్కర్ జీవితం వెండితెరపైకి తీసుకురాబోతున్నట్లు తెలిపింది. నేడు ఆమె 300వ జయంతి సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఈ విషయాన్ని ప్రకటించారు. అహల్యా బాయి జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని, అందుకే ఆమె కథను సినిమా రూపంలో ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.ఈ చిత్రం మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ విడుదల కానుంది. అంతేకాకుండా, దూరదర్శన్ మరియు ఇతర ఓటీటీ వేదికల్లోనూ ఈ బయోపిక్‌ను అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తామని సీఎం వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమా నిర్మాణంపై చర్చలు ప్రారంభమయ్యాయని ఆయన పేర్కొన్నారు

# భవిష్యత్తులో 'ఉగ్రవాదం' అనే పేరు
## వినపడకుడదు : విజయ్ దేవరకొండ




జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చర్యకు సంబంధించి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. పాకిస్థాన్ దాదాపు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయగా.. ఇందులో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. అయితే భారత సైన్యం చేసిన ఆపరేషన్‌పై ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత సైన్యానికి మద్దతుగా పోస్ట్‌లు పెడుతున్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చర్యకు సంబంధించి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది.తాజాగా నటుడు విజయ్ దేవరకొండ కూడా భారత సైన్యానికి మద్దతుగా పోస్ట్ పెట్టాడు.ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో దేశంలోని మన సైనికులు, మహిళలు, అమాయక ప్రజలందరి భద్రత కోసం ప్రార్థిస్తున్నాను. భవిష్యత్తులో 'ఉగ్రవాదం', 'దాడులు' అనే పదాలు వినిపించని ఒక కొత్త శకం కోసం మనమందరం ఎదురుచూస్తున్నాం. ప్రతి ఒక్కరూ తమ జీవితాలను స్వేచ్ఛగా గడపా లని ఆశిస్తున్నా ను. అందరూ శాంతియుతంగా, సుసంపన్న ంగా మరియు ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాము. జై హిందే ఆపరేషన్ సిందూర్ అంటూ విజయ్ దేవరకొండ రాసుకోచ్చాడు

# బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్‌ని కలిసిన అల్లు అర్జున్



పుష్ప 2 ది రూల్ సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్‌ను ముంబైలో ఆయన నివాసంలో కలిశారు. వీరిద్దరూ కలిసి ఉన్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ భేటీకి సంబంధించిన వివరాలు అధికారికంగా వెల్లడి కానప్పటికీ, ఇద్దరు పెద్ద స్టార్లు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానులు అనేక ఊహాగానాలు చేస్తున్నారు. కొందరు వీరిద్దరూ కలిసి ఒక పాన్-ఇండియా ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం ఉందని అభిప్రాయపడుతుండగా, మరికొందరు ఇది కేవలం సాధారణమైన మర్యాదపూర్వక కలయిక అయి ఉండొచ్చని భావిస్తున్నారు.అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప 2: ది రూల్ సినిమా విజయం తర్వాత ఫుల్ జోష్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో ఒక భారీ ప్రాజెక్ట్‌లో నటించనున్నారు. దీనికి సంబంధించిన సన్నాహాలు కూడా జరుగుతున్నాయి. మరోవైపు ఆమిర్ ఖాన్ తన తదుపరి చిత్రం 'సితారే జమీన్ పర్' విడుదలకు సిద్ధమవుతున్నారు. అయితే, ఈ ఇద్దరు అగ్ర నటుల కలయిక వెనుక ఉన్న అసలు కారణం ఏమిటనేది తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

# కాంతార 2 షూటింగ్‌లో విషాదం
## నదిలో కొట్టుకుపోయిన నటుడు



కాంతార 2 షూటింగ్‌లో విషాదం చోటు చేసుకుంది. కేరళకు చెందిన కపిల్ (32) అనే నటుడు ఉడుపి జిల్లాలోని కొల్లూరు సమీపంలో ప్రవహించే సౌపర్ణిక నదిలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. కాంతారా 2 సినిమా చిత్రీకరణ ముగిసిన తర్వాత కపిల్ తన స్నేహితులతో కలిసి సౌపర్ణిక నదిలో ఈతకు వెళ్లాడు. అయితే, దురదృష్టవశాత్తు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. వెంటనే అక్కడున్న వారు సహాయక చర్యలు చేపట్టినప్పటికీ, కపిల్‌ను రక్షించలేకపోయారు. ఈ సంఘటనతో కాంతారా 2 చిత్ర బృందం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. మరోవైపు కొల్లూరు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.కాంతారా సీక్వెల్ అయిన కాంతారా 2 చిత్రం అక్టోబర్ 2025లో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఉడుపి పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. కొద్ది నెలల క్రితమే ఈ చిత్రంలోని జూనియర్ ఆర్టిస్టులు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. వరుసగా జరుగుతున్న ఇలాంటి విషాదాలు చిత్ర యూనిట్‌ను కలచివేస్తున్నాయి.మరోవైపు సౌపర్ణిక నది చూడటానికి ఎంతో అందంగా కనిపిస్తున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో లోతైన గుంతలు మరియు బలమైన నీటి ప్రవాహాలు ఉండటం వల్ల ప్రమాదకరంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో నీటి ప్రవాహం మరింత ఎక్కువగా ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు.

# తండ్రి కాబోతున్న కిరణ్ అబ్బవరం..
## భార్య బేబి బంప్ పిక్స్ షేర్ చేస్తూ..



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. రాజా వారు రాణి గారు సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయ మయ్యారు కిరణ్ అబ్బవరం. ఈ మూవీతోనే తెలుగు తెరకు కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది రహస్య గోరఖ్. ఈ మూవీ షూటింగ్ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి, ఆ తర్వాత రిలేషన్ పెళ్లి వరకు వెళ్లింది. కిరణ్ అబ్బవరం ఇటీవలి కాలంలో క అనే సినిమాతో మంచి హిట్ కొట్టాడు. ఈ జోష్‌లో మరిన్ని సినిమాలని లైన్‌లో పెట్టాడు. అయితే కొన్నాళ్ల కితం ఓ గుడ్ న్యూస్ ని షేర్ చేసుకున్నారు కిరణ్ అబ్బవరం. తాము త్వరలో తల్లిదండ్రులం కాబోతున్నట్టు తెలియజేశారు .తాజాగా కిరణ్ అబ్బవరం భార్య రహస్య గోరఖ్ సీమంతం వేడుక ఘనంగా జరిపినట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో కొన్ని ఫోటోస్ తన ఇన్ స్టాలో పంచుకున్నారు రహస్య. అందులో బేబీ బంప్, కిరణ్ అబ్బవరంతో కలిసిన ఫోటోస్ ఉన్నాయి. ఇవి చూసిన ఆమె ఫాలోవర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక రీసెంట్ గానే కిరణ్ అబ్బవరం ఈ పిక్స్ చూసిన తర్వాత నెటిజన్స్ పలువురు సెలబ్రిటీలు రహస్య, కిరణ్ అబ్బవరం దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక రహస్య సినిమాలకి బ్రేక్ ఇవ్వగా, కిరణ్ అబ్బవరం.. ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్టుతో బిజీగా ఉన్నారు.క' సినిమా ప్రమోషన్స్ లో కిరణ్ అబ్బవరం తనపై వచ్చే ట్రోలింగ్స్ పై ఓపెన్ గానే మాట్లాడారు. ఎలాంటి ఇండస్ట్రీ నేపథ్యం లేకుండా ఎదుగుతున్న తనని ఎందుకింత ట్రోల్ చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ సమయంలో ట్రోలర్స్ కి 'క'సినిమాతో సమాధానం చెబుతానని చెప్పి, నిజంగానే ఆ సినిమాతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. కిరణ్ కెరీర్ లో 'క' సినిమా చాలా ప్రత్యేకంగా నిలిచింది. 'క' సినిమాకి ముందు కిరణ్ చేసిన దాదాపు సినిమాలు మాస్ నేపథ్యంలో వచ్చినవి. హీరో ఇమేజ్ కి, చేస్తున్న క్యారెక్టర్ సంబంధం లేకుండా ఉండడంతో కాస్త ట్రోలింగ్ ఎక్కువగా నడిచింది.. 'క' మాత్రం కథ, కాన్సెప్ట్ ని నమ్మి చేసిన సినిమా. ఎక్కడ కూడా అనవసరమైన ఎలివేషన్ లేకుండా సాగిన ఈ సినిమా ఆడియన్స్ మెప్పించింది. కిరణ్ పడ్డ కష్టానికి ఫలితం దక్కింది.

# దేశమంతా ఆపరేషన్ సిందూర్ గురించే చర్చ..
## ఎయిర్‌స్ట్రైక్‌పై వచ్చిన సినిమాలేంటో తెలుసా?




జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న విషయం తెలిసిందే. వారి హాహాకారాలు ఇంకా చెవుల్లో మార్మోగుతుండగానే, పాక్ ప్రేరేపిత ఉగ్ర మూకలపై భారత సాయుధ బలగాలు ఉక్కు పిడికిలి బిగించి దాడులకి దిగాయి. 'ఆపరేషన్ సింధూర్'తో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లలోని కీలక ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు జరిపి, ఉగ్రవాద లోకంకి వణుకు పుట్టించింది. అయితే మే 6 రాత్రి భారత సైన్యం పాకిస్తాన్‌పై వైమానిక దాడి చేసిన నేపథ్యంలో ఎయిర్ స్ట్రైక్ సినిమాలపై ఓ లుక్కు వేద్దాం. ముందుగా ఉరి : ది సర్జికల్ స్ట్రైక్ (2019) చిత్రం జీ5లో స్ట్రీమ్ అవుతుండగా, ఇది 2016లో ఉరి దాడికి ప్రతీకారంగా భారత వైమానిక దళం పాకిస్తాన్‌పై చేసిన సర్జికల్ స్ట్రైక్ ఆధారంగా రూపొందింది.ఇక అవరోధ్: ది సీజ్ విథిన్ సోని లివ్‌లో స్ట్రీమ్ అవుతుంది. ఇందులో ఉరి సర్జికల్ స్ట్రైక్, బాలాకోట్ వైమానిక దాడి వంటి సంఘటనలు చూపించారు. రక్షక్: ఇండియాస్ బ్రేవ్ వెబ్ సిరీస్ 2023లో విడుదల కాగా, ప్రస్తుతం ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది. ఈ వెబ్ సిరీస్ పుల్వామా ఉగ్రవాద దాడి తర్వాత భారత సైన్యం చర్యల కథను చూపిస్తుంది. రణనీతి : బాలాకోట్ అండ్ బియాండ్ వెబ్ సిరీస్ 2024లో విడుదలైంది. ఇప్పుడు జియో హాట్ స్టార్‌లో అందుబాటులో ఉంది. ఈ వెబ్ సిరీస్ కథ బాలాకోట్ వైమానిక దాడి నేపథ్యంలో రూపొందింది. 2024లో వచ్చిన ఫైటర్ చిత్రం ఇప్పుడు నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అవుతుంది. ఇది 2019లో పుల్వామా ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత వైమానిక దళం చేసిన బాలాకోట్ వైమానిక దాడి కథ నేపథ్యంలో రూపొందింది.2024లో వచ్చిన ఆపరేషన్ వాలెంటైన్ చిత్రం పుల్వామా ఉగ్రదాడి, ఆ తర్వాత భారత వైమానిక దళం చేసిన బాలాకోట్ వైమానిక దాడి నేపథ్యంలో రూపొందింది..వరుణ్ తేజ్, మానుషి చిల్లర్, నవదీప్, పరేష్ పహూజా వంటి నటులు ఇందులో ముఖ్య పాత్రలు పోషించారు. ప్రస్తుతం ఈ చిత్రం ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది. ఇక 2025లో వచ్చిన స్కై ఫోర్స్ 1965లో భారత వైమానిక దళం పాకిస్తాన్‌పై చేసిన తొలి వైమానిక దాడి ఆధారంగా రూపొందింది. అక్షయ్ కుమార్, వీర్ పహాడియా నటించిన ఈ చిత్రానికి అభిషేక్ అనిల్ కపూర్, సందీప్ కేవలానీ దర్శకత్వం వహించారు. ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం స్ట్రీమ్ అవుతుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861